వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
మంగళవారం, నవంబరు 11, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తెలంగాణ, రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదాలు... నివేదిక కోరిన సుప్రీంకోర్టు

జాతీయ రహదారులపై వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రమాద ఘటనలపై నివేదిక సమర్పించాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ)ను, తెలంగాణ, రాజస్థాన్ ప్రభుత్వాలను ఆదేశించింది. గత వారం ఉభయ తెలుగు రాష్ట్రాలలో రెండు భారీ బస్సు ప్రమాదాలు జరిగి 40 మంది మృతి చెందిన విషయం విదితమే. వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో సుప్రీంకోర్టు సుమోటో విచారణ చేపట్టింది. రాజస్థాన్‌లోని ఫలోడీ వద్ద జరిగిన ప్రమాదంపై జస్టిస్ జే.కె. మహేశ్వరి, విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఫలోడీతో పాటు తెలంగాణ-బీజాపూర్ జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదాలపై రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించింది. రోడ్డు నిర్వహణ సరిగా లేకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణమని సుప్రీంకోర్టు పేర్కొంది.

**మాయమైపోయిన మానవత్వంగల మహా మనిషి..**

# అందెశ్రీ ఇకలేరు

### అందెశ్రీకి ప్రముఖుల ఘననివాళి

సికింద్రాబాద్, నవంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): మానవత్వం కోసం పరితపించిన మానవత్వం గల మనిషి, మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు... మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు... అని మానవత్వం కోసం వెతికి, పరితపించిన మహామనిషి, ప్రముఖ రచయిత అందెశ్రీ (64) మాయమైపోయారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అందెశ్రీ లాలాపేట్ లోని నివాసంలో సోమవారం తెల్లవారుజామున స్పృహ తప్పి పడిపోయారు. దీంతో కుటుంబీకులు గాంధీ ఆస్పత్రికి తరలించగా, గుండెపోటుతో కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య, స్వస్థలం సిద్దిపేట జిల్లా రేబర్తి (గతంలో వరంగల్ జిల్లా), 1961 జూలై 18న జన్మించారు. అందెశ్రీకి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు.కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట 2006లో గంగ సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారం 2014లో అకాడమిఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో అందెశ్రీ కి జానకమ్మ జాతీయ పురస్కారం2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం, లోక్ నాయక్ పురస్కారం అందుకున్నారు.

జయ జయహే తెలంగాణ గీతం రచించిన అందెశ్రీ, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఇటీవల అందెశ్రీకి రూ.కోటి పురస్కారం అందించిన ప్రభుత్వం.ప్రజా కవి అందెశ్రీ పార్థివదేహానికి ప్రముఖుల నివాళులు.. లాలాపేటలోని ప్రొ. జయశంకర్ ఇండోర్ స్టేడియంలో ప్రజా కవి, రచయిత అందెశ్రీ పార్థివదేహానికి అంకులు నివాళులర్పించారు....



పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళులు అర్పించి ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులు ఓదార్చారు. మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. అందెశ్రీ ప్రజాకళలకు, ఉద్యమాలకు చేసిన సేవలు మరుపురానివని, వారు లేని లోటు పూడ్చలేనిదని తెలిపారు. ఆయన సాహితీ సంపద, ముఖ్యంగా "జయ జయహే తెలంగాణ" గీతం ఉన్నంత



వరకు "అందెశ్రీ" మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపి, ప్రజల్లో పరివర్తన తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తున్న సమయంలో అందెశ్రీ మన మధ్య లేకపోవడం

(మిగతా 2వ పేజీలో)



భారత రాజధాని ఢిల్లీ భయంకరమైన పేలుడు ధాటికి తూలిపోయింది. రాష్ట్రపతి, ప్రధాని వంటి అగ్రనేతలు నివసించే అత్యంత భద్రతా వలయంలో ఈ సంఘటన చోటు చేసుకోవడంతో దేశం మొత్తం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. చారిత్రాత్మక ఎర్రకోటకు సమీపంలో సోమవారం సాయంత్రం కారు పేలుడు సంభవించగా, 9 మంది పౌరులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరింత 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఒక్క క్షణంలో సంభవించిన ఈ విస్ఫోటం ప్రజలను గాల్లోకి విసిరేసింది. శరీరాలు చెల్లాచెదురయ్యాయి, వాహనాలు బూడిదయ్యాయి, దుకాణాలు నేలమట్టమయ్యాయి. శకలాలు ఎగురుతూ క్షణాల్లోనే ఆ ప్రాంతం విధ్వంసంగా మారింది. క్షతగాత్రుల కేకలతో పరిసరాలు దద్దరిల్లాయి. ఇది ఉగ్రదాడి అయి ఉండవచ్చని అనుమానంతో దేశవ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించారు.

# ఢిల్లీలో భారీ పేలుడు

## ఈ విషాద ఘటనలో 9మంది మృతి

- చారిత్రక ఎర్రకోట సమీపంలో సంభవించిన భారీ బ్లాస్ట్.. దేశమంతా ఉలిక్కిపాటు
- సుభాష్‌మార్గ్ సిగ్నల్ వద్ద కారులో అకస్మాత్తుగా విస్ఫోటనం
- గాలిలో ఎగిరిన ప్రజలు.. చెల్లాచెదురైన మృతదేహాలు
- 24 మంది గాయాలు.. వాహనాలు, దుకాణాల ధ్వంసం
- ఆత్మాహుతి దాడి అనుమానం.. దేశవ్యాప్తంగా హైఅలర్ట్
- రంగంలోకి ఎన్ఐఏ, ఎన్ఎస్‌జీ.. ఒక అనుమానితుడు అదుపులో
- సమగ్ర దర్యాప్తు హామీ ఇచ్చిన కేంద్రం
- హర్యానా రిజిస్ట్రేషన్ కారు.. యజమాని గురుగ్రామ్‌లో అరెస్టు



హైదరాబాద్, నవంబర్ 10 : సోమవారం సాయంత్రం ఢిల్లీలో చోటుచేసుకున్న భారీ పేలుడు దేశమంతా కలవరపరిచింది. ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ దగ్గర సుభాష్‌మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆగి ఉన్న ఐ20 కారులో సాయంత్రం 6.52 గంటలకు ఈ ఘటన జరిగింది. ఈ దుర్ఘటనలో 9 మంది మరణించగా, 20 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని లోక్‌నాయక్ జయప్రకాశ్ (ఎల్ఎన్‌జేపీ) ఆసుపత్రికి తరలించారు. పది అగ్నిమాపక యంత్రాలు వేగంగా చేరి మంటలను అదుపులోకి తెచ్చాయని

(మిగతా 2వ పేజీలో)




## జూబ్లీహిల్స్‌లో జెండా పాతేది ఎవరు?

హైదరాబాద్:నవంబర్ 10 : తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆసక్తి ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికకు దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యా యి,ఈరోజు ఉదయం కోట్ల విజయ భాస్కర్ రెడ్డి, బొటానికల్ గార్డెన్ లో ఎన్నికల సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అప్పగించారు. ఈ పోలింగ్ మంగళవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. గత ఎన్నికలతో పోలిస్తే గంట సమయం అదనంగా ఉంది. నియోజకవర్గ పరిధిలో మొత్తం 4 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. 139 ప్రాంతాల్లో 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు 58మంది బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ హఠాన్మరణంతో ఖాళీ అయిన స్థానం భర్తీ కోసం నిర్వహిస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సర్వం సిద్ధమైంది. జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నా యి. ఉప ఎన్నికలో

(మిగతా 2వ పేజీలో)



## 3 పార్టీలకు టెన్షన్

### భారీగా రంగంలోకి బెట్టింగ్ రాయుళ్లు

హైదరాబాద్, నవంబర్ 10 (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నిక ఆసక్తిని కలిగిస్తోంది. తెలంగాణ మాత్రమే కాదు ఏపీ ప్రజలు కూడా ఈ ఎన్నికను ప్రత్యేకంగా చూస్తున్నారు. ఎందుకంటే ఈ నియోజకవర్గంలో ఏపీ నుంచి వచ్చిన వారు అధికంగా ఉన్నారు.. అందువల్లే ఎవరు గెలుస్తారు? ఎవరికి ఎక్కువ ఓట్లు పడతాయి? ఏ పార్టీ ఎలాంటి హామీలు ఇచ్చింది? క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎలా ఉంది? అనే అంశాల మీద తెలంగాణ వారి కంటే, ఏపీ ప్రజలు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు.ఏపీ నుంచి చాలామంది ఇప్పటికే జూబ్లీహిల్స్ ప్రాంతానికి వచ్చారు. అలాగని వారు సర్వే సంస్థలలో పనిచేస్తున్న వ్యక్తులు కాదు. వారంతా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను అంచనా వేయడానికి ప్రధాన కారణం.. డబ్బు.. అలాగని వారికి ఇక్కడ ఓట్లు కూడా లేదు. ఇక్కడికి రావడానికి, క్షేత్రస్థాయిలో పర్యటించడానికి.. పార్టీల గురించి వాకబు చేయడానికి ప్రధానమైన కారణం ఒకటుంది.జూబ్లీహిల్స్ ప్రాంతంలో

(మిగతా 2వ పేజీలో)


# తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌పై సుప్రీంలో కోర్టు ధిక్కరణ పిటిషన్



న్యూ డిల్లీ నవంబర్ 10 : తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది.ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది.ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరఫు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ ప్రక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

వాయిస్ టుడే
మంగళవారం, నవంబరు 11, 2025

# ఢిల్లీలో భారీ పేలుడు



ఢిల్లీ పోలీసు కమిషనర్ సతీష్ గోల్చా తెలిపారు. ప్రత్యేక దర్యాప్తు బృందంతో పాటు ఎన్ఐఏ, ఎన్ఎస్‌జీ, నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ, ఎఫ్ఎస్ఎల్ సిబ్బంది ఘటనా స్థలంలో ఆధారాలను సేకరించారు. ఈ పేలుడు తర్వాత దేశంలోని అన్ని ప్రధాన నగరాలు, పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతాల వరకు హైఅలర్ట్ ప్రకటించారు. భద్రతా దళాలు నిఘాను పెంచాయి. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వే స్టేషన్లు, మెట్రో కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు మరింత బలపరచబడ్డాయి. ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లో పోలీసు తనిఖీలు కఠినతరం చేశారు. బీహార్‌లో మంగళవారం జరగనున్న రెండో దశ ఎన్నికల దృష్ట్యా కూడా అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే హోంమంత్రి అమిత్ షాను సంప్రదించి వివరాలు అడిగారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ మోదీ సంతాపం తెలిపారు. అమిత్ షా స్వయంగా ఎల్ఎన్‌జేపీ దవాఖానకు వెళ్లి గాయపడిన వారిని పరామర్శించారు. సంఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు.

### మృతుల సంఖ్యపై గందరగోళం

పేలుడు జరిగిన ప్రదేశం చుట్టూ భయానక దృశ్యాలు నెలకొన్నాయి. మృతదేహాలు విరిగిపడి రక్తం ఎర్రగా పారింది. మంటల్లో కాలిపోతున్న అవశేషాలు, చెల్లాచెదురైన అవయవాలు ఆ ప్రాంతాన్ని భీతావహంగా మార్చాయి. పోలీసులు 9 మంది మరణించారని చెబుతున్నా, ప్రత్యక్ష సాక్షులు మాత్రం 40%–%50 మంది వరకు ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని అంటున్నారు. పేలుడు శబ్దం వినగానే ప్రజలు పరుగులు తీశారని, భయంతో ఎవరికీ ఏం జరిగిందో అర్థం కాలేదని ఒక సాక్షి తెలిపాడు. కారు నడుస్తుండగానే పేలుడు జరిగిందని ఓ ఆటో డ్రైవర్ వివరించాడు. సోమవారం ఢిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లు మూసివుండటం వల్ల పెద్ద ప్రాణనష్టం తప్పిందని స్థానికులు తెలిపారు.

### ఆత్మాహుతి దాడి కోణం

పేలుడు సమయంలో కారులో ముగ్గురు ఉన్నారని అధికారులు గుర్తించారు. ఇది ఆత్మాహుతి ఉగ్రదాడి అయి ఉండవచ్చని విచారణ సాగుతోంది. ఘటనాస్థలంలో బుల్లెట్ కనుగొనబడింది. కారుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ నంబర్, సీసీటీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు. పేలుడు తీవ్రతతో పక్కనున్న ఆరు కార్లు, రెండు ఈ%–%రిక్షాలు, ఒక ఆటోరిక్షా పూర్తిగా కాలిపోయాయి. మొత్తంగా 22 వాహనాలు నాశనమయ్యాయి. సమీపంలోని షాపులు నేలమట్టమయ్యాయి. స్ట్రీట్‌లైట్లు కూడా పగిలిపోయాయి. పేలుడు సమాచారం అందిన 10 నిమిషాల్లోనే ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు చేరుకున్నారని అమిత్ షా వివరించారు. అయితే స్థానికులు మాత్రం దాదాపు గంట తర్వాతే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారని చెబుతున్నారు. సహాయక చర్యలు ఆలస్యమవ్వడంతో కొందరి గాయాల తీవ్రత పెరిగిందని వారు తెలిపారు.

### హైసెక్యూరిటీ జోన్‌లో ఘోర ఘటన

ఇది దేశ హృదయం – ఢిల్లీ. రాష్ట్రపతి, ప్రధాని వంటి ప్రముఖులు నివసించే హైసెక్యూరిటీ ప్రాంతం. అటువంటి సున్నితమైన ప్రాంతంలోనే సోమవారం సాయంత్రం ఓ కారు పేలిపోవడం దేశాన్ని కుదిపేసింది. ఏమి జరుగుతుందో అర్థం కాకముందే పక్కన ఉన్న ప్రజలు గాలిలో ఎగిరిపోయారు. మృతదేహాలు చెదిరాయి, వాహనాలు బూడిదయ్యాయి, దుకాణాలు దెబ్బతిన్నాయి. క్షణాల్లోనే ఆ ప్రదేశం రక్తసిక్తమై భయానక దృశ్యంగా మారింది. ఉగ్రదాడిగా భావిస్తున్న ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా, 20 మందికి గాయాలయ్యాయి. హర్యానాలో 2900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న కొన్ని గంటల్లోనే ఢిల్లీలో ఈ దాడి జరగడం చర్చనీయాంశమైంది.

### కారుకు పుల్వామా సంబంధం

పేలుడు జరిగిన కారు హర్యానాకు చెందిన నదీమ్ ఖాన్ పేరుతో రిజిస్టర్ అయినట్టు పోలీసులు తెలిపారు. అతడు మహ్మద్ సల్మాన్ నుంచి కారు కొనుగోలు చేసినట్టు సమాచారం. గురుగ్రామ్‌లో సల్మాన్‌ను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. విచారణలో అతడు ఈ కారును పుల్వామాకు చెందిన తారీఖ్ అనే వ్యక్తికి విక్రయించినట్టు వెల్లడయింది.

---

## మాయమైపోయిన మానవత్వంగల మహా మనిషి..

# అందెశ్రీ ఇకలేరు









భాదకరమని అన్నారు. రాష్ట్ర స్థాయి పదవిని కూడా సున్నితంగా తిరస్కరించారని చెప్పారు. సుప్రసిద్ధ తెలంగాణా కవి అందెశ్రీ మృతి పట్ల సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తీవ్ర దిగ్భ్రంతిని వ్యక్తం చేశారు. అందెశ్రీ భౌతిక కాయానికి బీ.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్., మాజీ మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎం.పీ. రవి చంద్ర, ఇతర నాయకులతో కలిసి పద్మారావు గౌడ్ నివాళులర్పించారు. అందె శ్రీ తో తన వ్యక్తిగత అనుబంధాన్ని పద్మారావు గౌడ్ గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం తెలంగాణా సమాజానికి లోటని, తెలంగాణా సంస్కృతిని చాటి పేద ప్రజల గొంతుకగా నిలిచారని నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు, అభిమానులకు పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

### కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి నివాళులు

అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటనీ, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, సహజ కవి అందెశ్రీ స్వర్గస్తులు కావడాన్ని తెలంగాణ సమాజం, కవులు, కళాకారులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. అనేక విషయాలను ముక్కుసూటిగా చెప్పే గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అందెశ్రీ, వారు రాసిన అనేక పాటు ప్రజల హృదయాల్లో ఎల్లప్పుడూ నిలిచిపోతాయన్నారు. మాయమైపోతున్నడమ్మ మనిషన్న వాడు అంటూ, జయ జయహే తెలంగాణ వంటి అద్భుతమైన పాటలను తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన పాటలతో లక్షలాది మందిలో స్ఫూర్తి రగిలించారనీ గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీ తో పాల్గొనే అవకాశం నాకు కలిగింది. పోరు యాత్రలో చాలా సభల్లో అందెశ్రీ పాల్గొన్నారనీ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నదులపై పరిశోధన చేసి పుస్తకం రాయాలనే సంకల్పంతో ఆయన అనేక పరిశోధనలు చేశారన్నారు. ఈ సమయంలో అమెరికాలో వారితో కలిసి పర్యటించే అవకాశం నదులపై చర్చించే అవకాశం లభించింది దురదృష్టవశాత్తు ఆ పుస్తకం పూర్తి కాకుండానే వారు మనకు దూరమయ్యారన్నారు. నరేంద్రమోదీ అంటే అందెశ్రీకి ఎంతో అభిమానమని, అనేకసార్లు మా ఇంటికి వచ్చి సమకాలీన అంశాలు, రాజకీయాలపై చర్చించుకునేవాళ్లనన్నారు. అలాగే అందెశ్రీ నాకు సలహాలు ఇచ్చేవారనీ గుర్తు చేసుకున్నారు.

చాలా పేదరికం నుంచి, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి.. గ్రామీణ ప్రాంతాల సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. సమాజంలో మార్పు రావాలని, ప్రజల్లో చైతన్యం కలిగించాలని ప్రతి క్షణం ఆలోచించేవారన్నారు.

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సంతాపం.

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ మృతి పట్ల బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "అందెశ్రీ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించిన అరుదైన కవి. ఆయనతో చాలాకాలంగా సన్నిహిత సంబంధం ఉందన్నారు. ఇటీవల ఢిల్లీలో కలిసినప్పుడు ఎంతో స్నేహపూర్వకంగా మాట్లాడారనీ, అందెశ్రీ మరణవర్త వినగానే తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానన్నారు. తెలంగాణ ఉద్యమ దశలో ప్రజల్లో ఆత్మగౌరవ స్ఫూర్తిని రగిలించిన ఆయన రచనలు చిరస్మరణీయ%శీ%. ముఖ్యంగా 'జయజయహే తెలంగాణ జననీ జయకేతనం' రాష్ట్ర గీతంగా చరిత్రలో నిలిచిపోయిందన్నారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి పిల్లలకు, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కలిగించాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.డిప్యూటీ మేయర్ దంపతుల ప్రగాఢ సానుభూతి... ఈ దుర్వార్తపై గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి లు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అందెశ్రీ మరణవార్త తీవ్ర విచారాన్ని కలిగించిందన్నారు. అందెశ్రీ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. 2001 సంవత్సరం నుంచి తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ తో పాటు మోతే శోభన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి లు తార్నాక ప్రాంతంలో తెలంగాణ సాధన కోసం అనేక సార్లు ఉద్యమాల్లో పాల్గొన్నారని, తెలంగాణ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచారని వారు గుర్తుచేశారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, అందెశ్రీ భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ధైర్యం చెప్పారు.

---

## జూబ్లీహిల్స్‌లో జెండా పాతేది ఎవరు?




4లక్షల 1వెయ్యి 365 మంది ఓట ర్లు అర్హులుగా ఉన్నారు. వారిలో 2లక్షల 8వేల 561 మంది పురుషులు, 1లక్ష 92వేల 779మంది మహిళలు, 25మంది ఇతరులు ఉన్నారు. నియోజకవర్గంలో 18మంది సర్వీసు ఓటర్లు, 123 మంది విదేశీ ఓటర్లు ఉన్నారు. మొత్తం 1,908 మంది ఓటర్లు వికలాంగులు, 6,859 మంది 18 నుండి 19 సంవత్సరాల వయస్సు గల మొదటిసారి ఓటర్లు ఉన్నారు. 85ఏళ్లు పైబడిన వారు సీనియర్ పౌరుల సంఖ్య 2,134మంది ఉన్నారు. 139 భవనాలలో 407 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక్కో స్టేషన్కు 986 ఓటర్లు ఉన్నారు. అత్యధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ స్టేషన్ నెంబర్ 9లో 1,233 మంది ఉండగా... అత్యల్పంగా పోలింగ్ స్టేషన్ నెంబర్ 263లో 540మంది ఉన్నారు. 11 పోలింగ్ కేంద్రాల్లో 1,200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నారు.

## 3 పార్టీలకు టెన్షన్

అనేక హోటల్స్.. లాడ్జిలలో చాలామంది దిగడానికి ప్రధాన కారణం బెట్టింగులు వేయడమే.. ఇక్కడ ఎవరు గెలుస్తారు? ఏ పార్టీ ఓడిపోతుంది? గెలిచే పార్టీ అభ్యర్థికి ఎంత మెజారిటీ వస్తుంది? అనే అంశాల మీద బెట్టింగులు జోరుగా సాగుతున్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మీద భారీగా బెట్టింగులు నడుస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే క్రమంలో గులాబీ పార్టీ అభ్యర్థి సునీత విజయం సాధించే అవకాశాలు లేకపోలేదని.. ఆమె గెలుపు మీద కూడా భారీగా బెట్టింగులు నడుస్తున్నట్టు సమాచారం. అందువల్లే వారంతా కూడా జూబ్లీహిల్స్ ప్రాంతంలో కొద్దిరోజులుగా తిష్ట వేసినట్టు తెలుస్తోంది.. ఓ అంచనా ప్రకారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలపై దాదాపు 300 నుంచి 400 కోట్ల వరకు బెట్టింగులు నడుస్తున్నట్టు తెలుస్తోంది.. కొంతమంది ప్రత్యేక ముఠాగా ఏర్పడి ఏ వ్యవహారం సాగిస్తున్నట్టు తెలుస్తోంది. ఈముఠా సభ్యులు ఎప్పటికప్పుడు సర్వే చేయించుకుని.. దాని ఆధారంగా బెట్టింగ్లు సాగిస్తున్నట్టు తెలుస్తోంది.జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో నేటితో ప్రచారం ముగుస్తుంది. మంగళవారం పోలింగ్ ప్రారంభమవుతుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది.. నేటిసాయంత్రం నుంచి ఓట్ల లెక్కింపు పూర్తయ్యే దాకా ఇక్కడ వైన్ షాపులను బంద్ చేస్తారు. బయట వ్యక్తులను స్థానికంగా ఉండకుండా బయటికి పంపించేస్తారు.


### మాటల తూటాలు..

ఉప ఎన్నికలను అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్, అధికారంలో ఉన్నాం కాబట్టి గెలిచి తీరాలని కాంగ్రెస్ పట్టుదలతో ఉన్నాయి. ఇక ఇక్కడ సత్తాచాటి తెలంగాణలో నెక్ట్స్ బీజేపీదే అని సంకేతం ఇవ్వాలని బీజేపీ ఉవ్విళ్లూరుతున్నాయి. మూడు పార్టీల నాయకుల ప్రచారం చివరి రోజు ప్రత్యర్థులపై మాటల తూటాలతో దండయాత్ర చేస్తున్నారు. అభ్యర్థుల విజయాన్ని పార్టీ ప్రతిష్టగా మార్చుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రచారం పీక్‌కు చేరింది.

పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న కొద్దీ అభ్యర్థులు ప్రతి ఓటరిని వ్యక్తిగతంగా చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. స్వీయ అభివృద్ధి వాగ్దానాలు, స్థానిక సమస్యల పరిష్కార హామీలు, మత–జాతి ప్రాతిపదికన కాకుండా అభివృద్ధి రహదారిగా తామే నిలుస్తామన్న ప్రచారం తారస్థాయికి చేరింది. ప్రచార సమయం ముగిసిన వెంటనే హైదరాబాద్ పోలీసు బలగాలు ఎలక్షన్ కోడ్ అమలులోకి దిగి కఠిన పర్యవేక్షణ మొదలుపెట్టనున్నాయి. పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆదేశాల ప్రకారం ఆదివారం సాయంత్రం ఆరు గంటల నుంచి నవంబర్ 11న సాయంత్రం ఆరు గంటల వరకు వైన్స్ షాపులు, బార్లు మూసివేస్తారు.ప్రచారం ముగిసిన వెంటనే ప్రలోభాలకు తెరతీయనున్నారు. ప్రచారంలో చివరి రోజు ర్యాలీలు, పాదయాత్రలు చేశారు. రాత్రి నుంచే డబ్బుల పంపిణీకి సిద్ధమవుతున్నారు. దీనిని అడ్డుకునేందుకు పోలీసులూ వ్యూహం రూపొందిస్తున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం,పత్తి, సోయా పంటల కొనుగోళ్ల కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

### – వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లకు ఆదేశాలు



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... వాయిస్ టుడే ప్రతినిధి):– హైద్రాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు,పౌర సరఫరాల,సహకార,సంబంధిత అధికారులతో ధాన్యం,కాటన్, సోయా, కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, లు వీడియో కాన్ఫరెన్స్ సోమవారం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ హనుమంత రావు,రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం, పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, వాతావరణ పరిస్థితులను రైతులకు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంచాలని, కేంద్రాలలో ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీస్, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని, సూచించారు. మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, అంశాలపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే ధాన్యం సేకరణ కొనుగోళ్ల విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై అధికారి రోజారాణి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీధర్ వ్యవసాయ శాఖ అధికారి రమణ రెడ్డి, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ మార్కెటింగ్ అధికారి సబితా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అందెశ్రీ మృతి రాష్ట్రానికి తీరని లోటు

### తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కుల చైర్మన్ బోరెడ్డి అయోధ్య రెడ్డి

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి):– కవి..గాయకుడు.. తెలంగాణ జాతీయ గీతం రచయిత.. తెలంగాణ ఉద్యమ నేత.. ఎగిసిపడిన తెలంగాణ కెరటం. ఉదయించే సూర్యుడు..నేడు అస్తమించాడంటే.. తెలంగాణ ప్రజలు ఎవరు నమ్మలేకపోతున్నారు."జయ జయహే..తెలంగాణ జనని జయకేతనం.. ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం.." గొంతుక మూగపోవడం.." మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు... మచ్చుకైనా కనరాడు చూడు...మానవత్వం గల్లవాడు... మాయమై పోవడం.. ఎంతో బాధాకరమని... ఆదివారం తన ఇంట్లో జరిగిన అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి.. సాయంత్రం వరకు తనతో కాలం గడిపి.. సాయంత్రం ఆయన ఇంటికి వెళ్లడం.. సోమవారం ఉదయం వారి ఇంట్లో చాతినొప్పితో కుప్పకూలిన అందెశ్రీ మృతి చెందడం..తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కుల చైర్మన్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని అయోధ్య రెడ్డి ఇంటిలో...అయ్యప్ప పడి పూజలో ఆదివారం ఉదయం పాల్గొని ప్రత్యేక పూజలు చేసి భోజనం చేసిన అందెశ్రీ... సాయంత్రం తమతో కాలం గడిపిన.. మేధావి.. యోధుడు.. సోమవారం ఉదయం ఆయన మృతి వార్త వినడం.. తన కన్నీటి ధారలను అయోధ్య రెడ్డి ఆపుకోలేకపోయారు. మాటే పాట.. మాటే తన నోటి పాటలా... ప్రవహించే నదిలా.. పయనించే గోదావరిలా.. తన మాట.. పాట.. ద్వారా " నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల అభిమానాన్ని చు చూరగొన్న.. ప్రముఖ కవి.. గాయకుడు.. అందెశ్రీ అందని లోకానికి వెళ్లిపోవడం చాలా బాధాకరమని.. నిన్నటి వరకు తాను చేసే అయ్యప్ప స్వామి పడి పూజలులో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కవి గాయకుడు.. అందెశ్రీ నేడు లేకపోవడంతో ..తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కుల చైర్మన్ బో రెడ్డి అయోధ్య రెడ్డి..తన కన్నీటి వినమ్రనతో నివాళులర్పించారు.

## నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల అభిమాని "అందెశ్రీ కి" ఘన నివాళులు

### – భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి):– జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం.. ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం... తరతరాల చరిత గల తల్లి నీరాజనం... పద పదాన నీ పిల్లలు ప్రణమిల్లిన శుభ తరుణం...."తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత.. ప్రముఖ కవి.. అందెశ్రీ.. మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కన్నీటి వినమ్రణతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. కవికోవిదుడు.. మాటే ఆయన పాట.. పాటే ఆయన మాట.. అందెశ్రీ నోటిలోనే ఉంది... " మాయమైపోతున్నడమ్మా... మనిషన్నవాడు.. మచ్చు కైనా కనరాడు చూడు.. మానవత్వం గల్లవాడు..." అన్న పాట గాయకుడు అందెశ్రీ.. నేడు మనలో లేకపోవడం..నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల అభిమానాన్ని చూరగొన్న కవి అందేశ్రీ...అకాలమరణం చాలా బాధాకరం.. ఈ సందర్భంగాశఅందెశ్రీ భౌతికకాయాన్ని సందర్శించి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి..పూలమాలవేసి నివాళులర్పించి.. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈయనతో పాటు తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, నూక కిరణ్ యాదవ్,గంట్ల వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సర్వర్ డౌన్

### క్రయ, విక్రయ దారులకు ఇబ్బందులు

కుత్బుల్లాపూర్ నవంబర్ 10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సర్వర్ డౌన్ , డాక్యుమెంట్ రైటర్లను లోపలికి అనుమతించకపోవడం వల్ల క్రయవిక్రయదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డాక్యుమెంట్లు ఎక్కడ సమర్పించాలి, ఏ కౌంటర్లో పనులు జరుగుతాయి అన్న స్పష్టత లేక ప్రజలు అయోమయానికి గురయ్యారు. సాంకేతిక సమస్యల కారణంగా స్లాట్ బుకింగ్ చేసినవారి సమయం ముగిసి, స్లాట్లు రద్దయ్యాయి. దూర ప్రాంతాల నుండి లక్షల రూపాయలు వెచ్చించి, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకుని వచ్చిన వారు తిరిగి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. "ప్రతి సారి ఇలా వస్తూ పోతూ మాకు ఆర్థిక భారం, సమయ నష్టం జరుగుతోంది%ా% ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి" అని క్రయవిక్రయదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



అంతేకాకుండా కార్యాలయంలో సిబ్బంది తక్కువగా ఉండటంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది సంఖ్యను పెంచకుండా ప్రజలను ఇక్కట్లు పడేలా చేస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్లకు తిరిగి పని అనుమతులు (లైసెన్స్) ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

పార్కింగ్ సదుపాయం లేక కార్యాలయం బయట వాహనాలు నిలిపేస్తే ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధిస్తున్నారు. రూ.100 పని కోసం వస్తే రూ.1,000 చలానా పడుతోంది. ఇది ప్రజలపై అదనపు భారమని వాపోతున్నారు.

**క్రయవిక్రయదారుల డిమాండ్లు:**

సర్వర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కార్యాలయంలో సిబ్బందిని పెంచాలి

డాక్యుమెంట్ రైటర్లకు లైసెన్స్ ఇచ్చిన చో పని సవ్యంగా జరుగుతుంది

పార్కింగ్ సదుపాయం అందుబాటులోకి తేవాలి

ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## అందెశ్రీ మరణం సాహితి లోకానికి తీరని లోటు



వాయిస్ టుడే/ యాదగిరి గుట్ట : ప్రజా కవి, రచయిత డా. అందెశ్రీ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. తన అక్షరాలతో, పాటలతో కోట్లాది తెలంగాణ ప్రజల హృదయాలను కదిలించిన ప్రజా కవి డా. అందెశ్రీ ఆయన రాసిన కవితలు, పాటలు తెలంగాణ భాష, సంస్కృతులకు అద్దం పట్టాయి. నిత్య జీవితంలోని కష్టాలను, ప్రకృతి అందాలు, మానవ సంబంధాలను ఆయన కవిత్వం కళ్ళకు కట్టినట్లు చూపింది."జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం" పాట తెలంగాణ ప్రజల గుండె చప్పుడు తెలంగాణ రాష్ట్ర సాధన లోఆయన పాత్ర చిరస్మరణీయము ఈ పాట తెలంగాణ రాష్ట్ర గీతంగా ఎంపిక కావడం ఆయన సాహిత్యానికి దక్కిన గొప్ప గౌరవం ఆయన మన మధ్య లేకపోయిన అందెశ్రీ పాటలు మాత్రం శాశ్వతంగా ఉంటాయి. ఆయన మరణం తీరని లోటు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడినీ ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

## చికిత్స పొందుతూ భిక్షకుడు మృతి

శేరిలింగంపల్లి, నవంబర్ 10(వాయిస్ టుడే): చికిత్స పొందుతూ భిక్షకుడు మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఓ వ్యక్తి లింగంపల్లి రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్ 6 వైపు అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని ఈనెల 9న డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్నారు. సమాచారం అందుకున్న చందానగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోగా సుమారు 40 సంవత్సరాలు పైబడిన భిక్షకుడు అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లుగా గమనించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన ను మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించారు. అయితే చికిత్స పొందుతున్న ఆయన గత సోమవారం మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. పై ఫోటో ఆధారంగా ఎవరైనా ఈయనను గుర్తు పట్టినట్టయితే చందానగర్ పోలీస్ స్టేషన్ లో గాని 9490617118,8712663184 ఫోన్ నెంబర్ల ద్వారా సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.



## ముద్దగౌని సతీష్ గౌడ్ సేవలు అభినందనీయం: ఎమ్మెల్సీ మధుసూదనాచారి

ఎల్బీనగర్, వాయిస్ టుడే: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. సోమవారం వనస్థలిపురంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ ముద్దగౌని సతీష్ గౌడ్ శివ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు, స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. అంతకుముందు మధుసూదనాచారిని సతీష్ గౌడ్ గురుస్వామి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ మాలాధారణ చేసిన స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సతీష్ గౌడ్ గురుస్వామి సేవలను కొనియాడారు. మాలాధారణ చేసిన స్వాములందరూ మండలకాలం పూర్తయిన తర్వాత కూడా ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని సూచించారు. తమను ఆహ్వానించి స్వామివారి సేవలో భాగం చేసినందుకు సతీష్ గురు స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివ ప్రకాష్,దేవాలయ కమిటీ సభ్యులు సాయినాథ్ రాజ్, కళ్యాణ్,సుబ్బు,సందీప్, పవన్,శివ భక్తులు,అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గంజాయి వ్యతిరేక కమిటీ సమావేశాన్ని జయప్రదం చెయ్యండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

కుత్బుల్లాపూర్ నవంబర్ 10(వాయిస్ టుడే): మంగళవారం నాడు సిపిఐ కార్యాలయంలో నిర్వహించబోతున్న అఖిల పక్షాల, బస్తి కమిటీ ల సమావేశాన్ని జయప్రదం చెయ్యాల్సిందిగా నేడు జగతగిరిగుట్ట లో గుట్ట ఇన్స్పెక్టర్ వెంకటేష్ కార్పొరేటర్ జగన్ కాంగ్రెస్ నాయకులు సాయి పంతులకు,జగతగిరిగుట్ట బస్తి పెద్దలకు,మైసమ్మ నగర్ ఏ,బి బ్లాక్ శ్రీనివాస్ నగర్,లెనిన్ నగర్ మక్దుమ్ నగర్ బస్తి పెద్దలకు ఆహ్వాన పత్రిక కరపత్రాన్ని ఇచ్చి సమావేశనికి హాజరు కావాల్సిందిగా కోరడం జరిగింది. ఈ సందర్భంగా అందరు మాట్లాడుతూ మంచి కార్యక్రమామని ఇలాంటి సమావేశాలను నిర్వహించడం శుభపరిణామని కావున అందరం హాజరై సమావేశాన్ని జయప్రదం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్,ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథ్, ప్రజానాట్యమండలి బాబు,పార్టీ నాయకులు వెంకటేష్,జంబూ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 40 రోజులకు చేరిన ఓయూ అధ్యాపకుల నిరసనలు

సికింద్రాబాద్ (వాయిస్ టుడే): ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు సీఏఎస్ ప్రమోషన్స్లో జరిగిన అవకతవకలపై చేస్తున్న పోరుబాట 40వ రోజుకు చేరింది. ఈ మేరకు సోమవారం ఓయూ ఫిజిక్స్ డిపార్టుమెంట్ వద్ద నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరిట్ ఆధారంగా ప్రమోషన్స్ ఇచ్చామని ఓయూ అధికారులు చెప్తున్నప్పటికి కొందరి అధ్యాపకుల పట్ల ఆశ్రిత పక్షపాతం, మరి కొందరి పట్ల కక్ష సాధింపు అనే కొలమానాన్ని ఓయూ వీసి సీఏఎస్ ఇంటర్వ్యాల్లో అమలు పరిచారనీ ఆరోపించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి గత కొన్ని రోజుల నుంచి లంచ్ అవర్లో అధ్యాపకులు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నా అధ్యాపకుల నిరసనలపై ఓయూ అడ్మినిస్ట్రేషన్ స్పందించకపోవడంపై ఔటాను చర్చించడానికి పిలువకపోవడం చాలా విచారం కరం అని ఔటా అధ్యక్షులు ప్రొ. మనోహర్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు వెంకటదాస్, నతానియేల్, మాధురీ, సుజాత, శశికళ, అపర్ణ, కామర్స్ కాలేజీ గంగాధర్, రామచంద్రనాయక్, అరవింద్, రమేష్ బాబు, పి. రమేష్, సురేష్ కుమార్ తదితరులున్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 11 నవంబరు 2025



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కారము చూపాలని అధికారులకు సూచనలు

### – యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... వాయిస్ టుడే ప్రతినిధి ): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కారము చూపాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కరరావు లతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి 50 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 33, జిల్లా పంచాయతీ 4,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 2, ల్యాండ్స్ %ఁ% సర్వే 2, ఇరిగేషన్ 2, మున్సిపాల్టీ 2,వైద్య శాఖ,మార్కెటింగ్,జిల్లా సంక్షేమ శాఖ,సివిల్ సప్లై,హౌసింగ్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ జయమ్మ, జడ్పీ సీఈవో శోభారాణి, డిఆర్డిఏ పి.డి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయ సింగ్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కవి..రచయిత..అందెశ్రీకి ఘన నివాళి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి ):– బోనగిరి పట్టణం ప్రిన్స్ చౌరస్తా నందు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో అందెశ్రీ కి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ అందే శ్రీ చరిత్ర తెలంగాణ రాష్ట్రం మరువలేని ఆయన యొక్క పోరాట ప్రతిమ అంకుటిత అన్యాయమవుతున్న తెలంగాణ రాష్ట్రంపై విప్లవాత్మకమైన పాటలతో చైతన్యం చేసి కాకతీయ యూనివర్సిటీ ఉస్మానియా యూనివర్సిటీ ఉవ్వెత్తున విప్లవ జ్వాలలు ఆయన గానంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి చేసిన సేవ మరువలేనిది వచ్చిన తెలంగాణ తెలంగాణ బతుకులు మారుతాయని 1200 మంది బలి దానాలపై కొంతమంది నిరంకుశ పాలనతో మళ్లీ తెలంగాణ ఆగమవుతుందని టిఆర్ఎస్ ప్రభుత్వం పై అనేక రకాల విమర్శలు ఆయన పాటలతో చైతన్యపరిచాడు ఆయన స్ఫూర్తి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు మరువలేనిది జయ జయహో తెలంగాణ అనే గానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి గౌరవించి తెలంగాణ రాష్ట్ర గీతంగా ఏర్పాటు చేశాడు. ఎప్పటికీ మరువలేరు ఆయన జీవితం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అంకితం ఆశయాలకు ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా భావించాలి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ కార్యక్రమం నందు జిల్లా గ్రంథాల చైర్మన్ అవేష్ చిస్తి మాజీ మున్సిపల్ బర్రెజహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్అధ్యక్షులు సామల రవీందర్ డిసిసి ప్రధాన కార్యదర్శి మదర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహ ఇరపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## నేటి నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం


నాగార్జునసాగర్ నవంబర్ 10 వాయిస్ టుడే ప్రతినిధి: ఎంజేపీ గురుకుల పాఠశాల మైదానంలో నేటి నుండి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం కానున్నట్లు నాగార్జునసాగర్ బీసీ గురుకులం ప్రిన్సిపల్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 14 అండర్ 19 క్రీడా పోటీలను ఈనెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సాగర్లోని బీసీ గురుకుల పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా విద్యాధికారి బిక్షపతి, ఆర్ సి ఓ స్వప్న మరియు డిసిఓ సంధ్య తదితరులు పాల్గొంటారని ఈ క్రీడా పోటీలలో 14 కళాశాలలో 16 పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గొంటారని, క్రీడా పోటీలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వివరించారు.



# మాటతోనే పాట.. పాటతోనే మాట.. “ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గొంతుకై.. “ జయ జయహే తెలంగాణ.. జననీరాజనం గీతాలాపన “ రచయిత అందెశ్రీ అస్తమయం

**“ జయ జయహే తెలంగాణ.. జననీ..నీరాజనం గీతాలాపన..”ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు “ తెలంగాణ గీతా న్ని కానుకగా “ అందజేసిన ఘనత ఆ మేధావి అంద్రశీకే దక్కింది.**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి ):– కవి..గాయకుడు.. తెలంగాణ ఉద్యమ నేత.. ఎగిసిపడిన తెలంగాణ కెరటం. ఉదయించే సూర్యుడు..నేడు అస్తమించాడంటే.. తెలంగాణ ప్రజలు ఎవరు నమ్మలేకపోతున్నారు. సోమవారం ఉదయం ఇంట్లో చాతినొప్పుతో కుప్పకూలిన అందెశ్రీ (64)గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందారు. సూరీడు ఉదయిస్తున్న సమయంలో...ఉదయం 7:25కి అందెశ్రీ (ఉద్యమ పాటల ప్రజాఅభిమాని) మృతి చెందినట్టు గాంధీ ఆసుపత్రి వైద్యులు ప్రకటించారు.1961 జూలై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో పుట్టిన అందె శ్రీ మంచి కవిగా గాయకుడిగా ఉమ్మడి రాష్ట్రాలలో మంచి పేరు ప్రఖ్యాతులుగాంచిన అందెశ్రీ నేడు ప్రజలనుండీ దూరమయ్యారంటే ఎవరు నమ్మశక్యం లేక పోతున్నారు. 60 ఏళ్ల అనంతరం తెలంగాణ సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో.. స్వరాష్ట్రంలో” తెలంగాణ గీతం విద్యార్థులచే ఆలాపన చేయించేందుకు తన స్వహస్తాలతో.. కలం చేత భూనీ..”జయ జయహే తెలంగాణ గీతం రచించిన అందెశ్రీ.. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలంగాణ గీతా న్ని కానుకగా అందజేసిన ఘనత ఆ మేధావికే దక్కిందని చెప్పవచ్చును.తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన అందెశ్రీ ఇటీవల రూ.కోటి పురస్కారం అందించిన ప్రభుత్వం, అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య..కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్..అశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట.



“2006లో గంగ సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారం”

అందెశ్రీకి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు..2014లో అకాడమిఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్

2015లో దాశరథి సాహితీ పురస్కారం అందుకున్న అందెశ్రీ..2015లో రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం

2022లో అందెశ్రీకి జానకమ్మ జాతీయపురస్కారం.. 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం.

లోక్ నాయక్ పురస్కారం అందుకున్న అందెశ్రీ నేడు లేకపోవడం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పలువురు మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు.



**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వలాల్ల నవీన్ కుమార్ యాదవ్ గెలుపు కొరకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నేతృతంలో సోమాజిగూడ డివిజన్ లోని బూత్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించగా 282 బూత్ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పలు విషయాలను వివరిస్తున్న దృశ్యం.**

– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి )

## కన్నుల పండుగగా జీడి కంటి సీతారాముల కల్యాణోత్సవం

**రూ 8 లక్షల విరాళం ప్రకటించిన కడియం శ్రీహరి.**

**వచ్చే శ్రీరామనవమి వరకు జనగామ నుంచి జీడికల్‌కు 8,30 కోట్లతో పక్కా రోడ్డు నిర్మాణం పూర్తి చేయిస్తాం**



హైద్రాబాద్ (వాయిస్ టుడే):శ్రీ వీరాచల జీడి కంటి సీతారాముల కళ్యాణం ఉత్సవ వేడుకలు కళ్యాణ మహొత్సవ వేడుకలు సోమవారం కన్నుల పండుగగా జరిగాయి. ఆలయ ధర్మకర్తలు ఏం శ్రీశైలం, ఆలయ పూజారి గట్టు శ్రీనివాసాచార్యులు, భార్గవ, మురళీధర్, శ్రీరంగం వారి బృందం చే అంగరంగ వైభవంగా శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహొత్సవం జరిపించారు. స్వామివారి కల్యాణానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కళ్యాణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈ ప్రశస్తమైన ప్రాచీన ఆలయం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో కోటి రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు. రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేలా తన వంతు గా రూ 8 లక్షల విరాళాన్ని ప్రకటించారు. భక్తులు సైతం ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వచ్చే శ్రీరామనవమి వరకు జనగామ పట్టణం నుండి జీడికల్ కు పక్కా రోడ్డు నిర్మాణం పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ వేడుకలకు చిలుకూరు గుట్ట చైర్మన్ శ్రీధర్ బాబు ఏసీపీ భీమ్ శర్మ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఎమ్మార్పీ రవీందర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై శ్రావణ్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివ,ఆలయ ధర్మకర్త లు పసునూరి ఉపేందర్,బి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీఏ వ్యవహారాలపై ఏసీబీకి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) కమిటీలో అవినీతికి సంబంధించి నమోదు చేసిన కేసులతోపాటు అభియోగ పత్రాలపై పూర్తి వివరాలు సమర్పించాలంటూ ఏసీబీకి సోమవారం హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణను ఈ నెల 25కు వాయిదా వేసింది. తనపై నమోదైన మూడు ఏసీబీ కేసులను కొట్టివేయాలని కోరుతూ హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు జి.వినోద్ పిటిషన్‌లు దాఖలు చేశారు. జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ సోమవారం విచారణ చేపట్టారు.హెచ్‌సీఏ సొమ్ము దుర్వినియోగంపై న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది ప్రజాధనమని, కమిటీ సభ్యుల సొంత డబ్బు కాదని వ్యాఖ్యానించారు. ఏసీబీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ కమిటీ సభ్యులు ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని వివరించారు. ఇప్పటివరకు 90 మంది సాక్షులను విచారించామని తెలిపారు.

## హెచ్‌ఎంటి ప్రీమియర్ లీగ్ సీజన్ - 4 ఘనంగా ముగింపు

### యువత ప్రతిభకు వేదికగా మారిన కుత్బుల్లాపూర్ హెచ్‌ఎంటి గ్రౌండ్స్ బికేఆర్ ఫౌండేషన్ నిర్వాహకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ (వాయిస్ టుడే) నవంబర్ 10 : క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్యం, స్నేహభావం పెంపొందిస్తాయని, క్రీడల ద్వారా యువత ఆరోగ్యంగా, సమాజ నిర్మాణంలో భాగస్వాములవుతారని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బికేఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు బొంగునూరి కిషోర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్ హెచ్‌ఎంటి గ్రౌండ్స్‌లో నిర్వహించిన హెచ్‌ఎంటి ప్రీమియర్ లీగ్ సీజన్%-%4 ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌ను ఫయాజ్, నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక యువత సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. మొత్తం ఎనిమిది జట్లు పాల్గొని ఏ, బీ గ్రూపులుగా విభజించి లీగ్ పద్ధతిలో మ్యాచ్‌లు ఆడగా, ఫైనల్ పోటీలో సంతు బ్లాస్టర్స్ విజేతగా నిలిచింది. రమేష్ ఎన్ హెచ్ ఆర్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేతలు, రన్నరప్ జట్లతో పాటు సీజన్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు ఆకర్షణీయ బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా క్రీడాభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంలో టియూడబ్ల్యూజే%-%ఐజేయు కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కలికి మూర్తి యర్రంశెట్టి, కార్యవర్గ సభ్యులు నాగబాబు, దుర్గారావు, శ్రీనివాస్ పాల్గొని యువ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఫయాజ్, నాగరాజు మాట్లాడుతూ, “హెచ్‌ఎంటి ప్రీమియర్ లీగ్ కేవలం క్రికెట్ పోటీ మాత్రమే కాదు, యువత ప్రతిభను వెలికితీసే వేదిక అన్నారు. భవిష్యత్తులో ఈ పోటీలను మరింత విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం” అన్నారు. క్రీడా మైదానం అంతా ఆటగాళ్ల ఉత్సాహం, ప్రేక్షకుల హర్షధ్వానాలతో మార్మోగి, హెచ్‌ఎంటి గ్రౌండ్ క్రికెట్ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ముగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, గజా, భరత్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, కృష్ణ మహాలక్ష్మి నగర్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, జయసింహ, మహిపాల్ రెడ్డి, పండు, కరీం, ఇక్బాల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. హెచ్‌ఎంటి ప్రీమియర్ లీగ్ %-% యువతలో క్రీడాస్ఫూర్తి, సమైక్యతకు ప్రతీకగా నిలిచింది.

## హైదరాబాదు ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2025 బ్రోచర్ ఆవిష్కరణ



హైదరాబాద్,నవంబర్ 10: కరాటే ఇండియా ఆర్గనైజేషన్ (కేఐఓ) న్యూ ఢిల్లీ లోని ప్రధాన కార్యాలయంలో సోమవారం హైదరాబాద్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2025 బ్రోచర్ ను కేఐఓ అండ్ సీకేఎఫ్ అధ్యక్షులు, ఏకేఎఫ్ ఈసీ సభ్యులు మరియు 8వ డాన్ బ్లాక్ బెల్ట్ హన్షీ భారత్ శర్మ ఆవిష్కరించారు. డిసెంబర్ 13, 14 తేదీల్లో హైదరాబాద్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా హన్షీ భారత్ శర్మ మాట్లాడుతూ... ఈ ఛాంపియన్షిప్ ను సీకోకై కరాటే తెలంగాణ సంస్థ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ తో కలిసి నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అనుమతితో జరుగుతుంది. ఇది వర్ల్డ్ కరాటే ఫెడరేషన్ (డబ్ల్యూకేఎఫ్) కు అనుబంధంగా ఉంది. “హైదరాబాదు ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ యువ కరాటే క్రీడాకారులకు తమ నైపుణ్యాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రదర్శించే అద్భుతమైన వేదికగా నిలుస్తుంది అన్నారు. దేశ వ్యాప్తంగా కరాటే కళ స్ఫూర్తిని మరింత పెంచడమే తమ లక్ష్యం అని తెలిపారు. మాస్టర్ టి. కనక రాజు (డబ్ల్యూకెఎఫ్ అండ్ ఏకెఎఫ్ జడ్జ్, సీకో అధికారిక ఇన్‌స్ట్రక్టర్, తెలంగాణ), మాస్టర్ జే. ప్రవీణ్ కుమార్ (ఏకెఎఫ్ జడ్జ్ అండ్ డబ్ల్యూకెఎఫ్ కోచ్) లతో పాటు ఈ కార్యక్రమంలో టీ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, కరాటే ఇండియా ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ , కేఐఓ జాయింట్ సెక్రటరీ కీర్తన్ కొండ్రు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

## 50% పూర్తయిన పనులు...

## డిసెంబర్ 26 కల్లా పనులు పూర్త....



సికింద్రాబాద్, నవంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను నేటి అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ స్థాయిలో నిర్మించుకుంటున్నామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఈమేరకు సోమవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జరుగుతున్న పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను పూర్తిగా పునర్నిర్మించుకుంటున్నామని, అద్భుతమైన రైల్వేగా మనం పేరు తెచ్చుకున్నామని చెప్పారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని రకాలా సౌకర్యాలు ఉండేలా డిజైన్ చేశామని, మొత్తం రూ.715 కోట్లు ఖర్చు పెడుతున్నానన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ప్రతి రోజు 1.97 లక్షల మంది, ప్రతి గంటకు 22 వేల మంది ప్రయాణికులు వస్తున్నారనీ, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండానే నిర్మాణం వేగవంతంగా చేపడుతున్నామన్నారు. వచ్చే ఏడాది దశల వారీగా ఈ నిర్మాణం అందుబాటులోకి రానుందనీ తెలిపారు. నాలుగు నెలల్లో సౌత్ బ్లాక్, డిసెంబర్ నాటికి రైల్వే స్టేషన్ పూర్తి కానుందనీ చెప్పారు. 3 వేల మంది ప్రయాణికులు కూర్చునేలా 3 ఎకరాల్లో వెయిటింగ్ హాల్, క్యాంటిన్ వంటి సదుపాయాలు, శంషాబాద్ ఎయిర్ పోర్టు సలహాలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ స్టేషన్‌కు నేరుగా మెట్రో అనుసంధానం చేపడుతున్నామన్నారు. బస్ స్టేషన్ కు నేరుగా చేరుకునేలా ఏర్పాట్లు కల్పిస్తున్నామన్నారు. 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్ డ్ సెక్యూరిటీ సిస్టమ్ స్టేషన్ లో ఉంటాయి. రోజుకు 5 లక్షల లీటర్ల మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పూర్తయితే ప్రతి రోజు 2.7 లక్షల మంది, గంటకు 32 వేల మంది ప్రయాణికులు వచ్చినా ఇబ్బందులు కలగకుండా తీర్చి దిద్దుతున్నాం. 1.65 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ నిర్మాణం జరుగుతోందన్నారు. భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చేసేందుకు మద్దతు ఇస్తాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి చేతుల మీదుగా స్టేషన్ ను ప్రారంభించుకోవాలనేది నా ఆకాంక్ష అని చెప్పరు. డిసెంబర్ 25 నాటికి మల్టి లెవల్ పార్కింగ్ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

తెలంగాణకు రైల్వే బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం 2014-15లో రూ.258 కోట్లు కాగా, 2025-26 నాటికి రూ.5,337 కోట్లకు పెరిగాయనీ, మోదీ హయాంలో దాదాపు 21 రెట్లు పెరిగింది. 2014-15 నుంచి 2025-26 వరకు 11 సంవత్సరాల కాలంలో తెలంగాణకు జరిగిన రైల్వే బడ్జెట్ కేటాయింపుల మొత్తం రూ. 30,832 కోట్లు. 2004-14 మధ్య 10 సంవత్సరాలలో తెలంగాణలో 136 కి.మీ.ల కొత్త లైన్ల నిర్మాణం జరిగితే, 2014-25 మధ్య 11 సంవత్సరాల కాలంలో 346 కి.మీ.ల కొత్తలైన్ల నిర్మాణం జరిగిందన్నారు. ఇందులో పెద్దపల్లి-నిజామాబాద్, జగ్గయ్యపేట-విష్ణుపురం, భద్రాచలం-సత్తుపల్లి, దేవరకద్ర-కృష్ణా, అక్కన్నపేట-మెదక్ వంటి కొత్త ప్రాజెక్టులను పూర్తి చేశామన్నారు.సిద్దిపేట-కొత్తపల్లి ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయి. 2004-14 మధ్య మన్మోహన్ సింగ్ గారి హయాంలో తెలంగాణలో ఒక్క డబ్లింగ్/ ట్రిప్లింగ్/ క్వాడ్రప్లింగ్ లైన్ల నిర్మాణం కూడా జరగలేదు. 2014-25 మధ్య 11 ఏళ్లలో 487 కి.మీ.ల డబ్లింగ్/ ట్రిప్లింగ్/ క్వాడ్రప్లింగ్ లైన్ల నిర్మాణం పూర్తయింది. ఇందులో సికింద్రాబాద్-మహబూబ్‌నగర్ డబ్లింగ్, రాఘవపురం-మందమర్రి ట్రిప్లింగ్, %వీమీూ% ఫేజ్- 2, కాజీపేట్ బైపాస్ ప్రాజెక్టులు ఉన్నాయి. కాజీపేట్-బల్లార్ష ట్రిప్లింగ్, కాజీపేట్-విజయవాడ ట్రిప్లింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయనీ చెప్పుకొచ్చారు.

2004-14 మధ్య తెలంగాణలో 759 కి.మీ.ల రైల్వేలైన్ల విద్యుద్దీకరణ జరగగా, 2014-25 మధ్య 1,959 కి.మీ. ల రైల్వేలైన్ల విద్యుద్దీకరణ జరిగింది. కొత్తగా నిర్మించిన రైల్వేలైన్లు %ఁ% నిర్మాణంలో ఉన్న రైల్వేలైన్లను మినహాయిస్తే, తెలంగాణలో 100 శాతం రైల్వే లైన్ల విద్యుద్దీకరణ జరిగింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 40 రైల్వేస్టేషన్ల ఆధునీకరణ జరుగుతోంది. పనులు పూర్తయిన వరంగల్, కరీంనగర్, బేగంపేట రైల్వే స్టేషన్లను ఇటీవలే ప్రారంభించుకున్నాం. అలాగే చర్లపల్లి రైల్వే స్టేషన్ ను కూడా వర్చువల్ గా ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారనీ చెప్పారు. గత పదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 293 రోడ్ అండర్ బ్రిడ్జిలు, 43 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, 49 ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం జరిగింది. హైదరాబాద్ నుంచి వేలమంది భక్తులు కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకుంటారు, వచ్చే సంక్రాంతి పండుగకు కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభించి, మల్లన్న భక్తులకు రైల్వేసేవలను అందుబాటులోకి తీసుకువచ్చేలా పనులు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.42,219 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందన్నారు. రూ.294 కోట్లతో కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సికింద్రాబాద్ లో ప్రారంభించుకున్నామనీ, రూ.908.15 కోట్లతో మహబూబాబాద్ పరిసర ప్రాంతంలో మెగా ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు చేయనున్నామన్నారు.

సికింద్రాబాద్‌లో 2 పిట్ లైన్లు, కాచిగూడలో 1 పిట్ లైన్ ఏర్పాటు చేసి వందేభారత్ మెయింటెనెన్స్ సౌకర్యాన్ని కల్పించనున్నారు. రూ.439 కోట్లతో వందేభారత్ కోచ్ ల మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక డిపో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రూ.521.36 కోట్లతో కాజీపేటలో ఏర్పాటు చేస్తున్న రైల్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రధానమంత్రి చేతుల మీదుగా ఏప్రిల్ నాటికి ప్రారంభించుకోనున్నామని చెప్పారు. రూ.412.26 కోట్లతో ఘట్ కేసర్ నుంచి యాదగిరిగుట్ట వరకు %వీమీూ% ఫేజ్-2 పొడిగింపు పనులను రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేకున్నా పూర్తి చేస్తాం. రానున్న మూడేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలన్న సంకల్పం పెట్టుకున్నాం. రూ.3,591 కోట్లతో 173 కి.మీ.ల పొడవున చేపట్టనున్న పాండురంగాపురం-భద్రాచలం-మల్కాన్‌గిరి కొత్త రైల్వే ప్రాజెక్టు కూడా ఓ కొలిక్కి వచ్చిందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.719 కోట్లు కాగా, ఇప్పటివరకు 50 శాతం పనులు పూర్తయ్యాయి. సౌత్ బేస్ మెంట్, మల్టీ లెవల్ కార్ పార్కింగ్, కాజీపేట వైపు ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి అయ్యాయి. సౌత్ మెయిన్ బిల్డింగ్, నార్త్ మెయిన్ బిల్డింగ్, కవర్ ఓవర్ ప్లాట్ ఫారం, హైదరాబాద్ వైపు ఫుట్ ఓవర్ బ్రిడ్జి తదితర పనులు నిర్మాణంలో ఉన్నాయన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం పనులు పూర్తి చేయాలి.....

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ముందు రోడ్డు విస్తరణ పనులు చేయాలని ఎన్నిసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాసినా పట్టించుకోవట్లేదనీ అన్నారు. చర్లపల్లి రైల్వేస్టేషన్ కోచ్ ఫ్యాక్టరీని పూర్తి చేయాలని కూడా కోరుతున్నానన్నారు. చర్లపల్లి రోడ్డు కనెక్టివిటీ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేస్తే రైల్వే శాఖ నుంచి కూడా కావాల్సిన మద్దతు కూడా అందుతుందన్నారు.



## మానవత్వం చాటుకున్న నిరుపేద మధ్యతరగతి వికలాంగుడు ఓదెల నరేష్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 10: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన మెట్ల పైన వృద్ధులకు వికలాంగులకు మతిస్థిమితం లేని వాళ్లకు కళ్ళు లేని వాళ్లకు చేతులు లేని వాళ్లకు తన వంతు సహాయంగా ఈరోజు సాయంత్రం అన్నదాన కార్యక్రమం చేసాడు దిక్కుతోచని స్థితిలో ఉన్న కానీ నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ తాను డిగ్రీ ఐటిఐ వరకు చదువుకున్నారు వారి తల్లిదండ్రులు వృద్ధులు పనిచేయని స్థితిలో ఉన్నారు అయినా కొంతమంది వికలాంగులు ఆకలితో బాధపడుతుంటే తన మనసు చలించి అన్నదాన కార్యక్రమం చేశాడు ఇలా 2016 నుండి కూడా చాలా సేవా కార్యక్రమాలు చేశాడు ఉద్యోగం కోసం అష్ట కష్టాలు దిక్కుతోచని స్థితిలో తిరుగుతున్నాడు గత 10సంవత్సరాలనుండి అయినా ఫలితం శూన్యం అని కన్నీరు అయినాడు ఉద్యోగం లేక అష్ట కష్టాలు పడ్డ ఎన్నిసార్లు అధికారుల దగ్గర కీ వెళ్లిన ఫలితం మాత్రం శూన్యం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ఇప్పటికైనా ప్రభుత్వం మరియు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో రమాదేవి ఈ వికలాంగుడిగా గుర్తించి ఏదైనా చిన్నపాటి ఉద్యోగం కల్పిస్తే తన వృద్ధులైన తల్లిదండ్రులను పోషించుకుంటూ ఉంటానని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.



## ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో పెట్టవద్దు

### - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 10 (వాయిస్ టుడే) సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్ లో పెట్టవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 86 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఘనంగా మున్నూరు కాపుల కార్తీక వనసమారాధన

## "ఐక్యంగా ముందుకు సాగితేనే మన అభివృద్ధి సాధ్యం"

## రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ పిలుపు





భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం మున్నూరు కాపుల ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వనసమారాధన – వనభోజన కార్యక్రమం ఉత్సాహంగా, శోభాయమానంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన లిలితెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ సమారాధన సభను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణలో మొదటి స్థానంలో ఉన్న మన సమాజం ఈ రోజు కులగణనలో 5వ స్థానంలోకి పడిపోయింది"

డాక్టర్ కొండ దేవయ్య పటేల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ.. "మన జనాభా తగ్గలేదు%ొ% కానీ ప్రభుత్వ విధానాల్లో మన సంఖ్యను పట్టించుకోకపోవడమే ఈ ఫలితం. తెలంగాణ ఏర్పాటైన 10 ఏళ్ళల్లో 20 లక్షల కోట్ల బడ్జెట్ . కానీ మున్నూరు కాపుల కేటగిరీకి ఒక్క రూపాయి నేరుగా కేటాయించలేదు.ఇది మనపై జరుగుతున్న స్పష్టమైన అన్యాయం" అని తెలిపారు. తదుపరి మాట్లాడుతూ.. "మన సమాజానికి చెందిన కొందరు ప్రజా ప్రతినిధులు తమ పార్టీ మేనేజ్‌మెంట్‌లో ఇరుక్కుపోయి, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై నోరు మెదపడం లేదు. మీరు ఏ పార్టీ లో ఉన్నా %-% ఉండండి%ొ% కానీ లిమన కులాన్ని కూడా కాపాడండిలి. రాజకీయపరంగా మనకి బలం పెరగాలంటే ఐక్యతే ఆయుధం" అని పిలుపునిచ్చారు.

### 33 జిల్లాల్లో ఇంటింటికి సభ్యత్వ నమోదు – కుటుంబ సమగ్ర సర్వే

మున్నూరు కాపుల నిజమైన జనాభా లెక్కలు ప్రభుత్వానికి తెలియజేయడానికి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో లికుటుంబ సర్వే టీములు

మహిళా, రైతు, యూత్, కార్మిక, విద్యార్థి, లీగల్ సెల్, బిజినెస్ కమిటీలు

ప్రతి ఇంటికి ప్రత్యేక సభ్యత్వ రిజిస్ట్రేషన్

ఈ చర్యల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర జనాభా లెక్కలు సిద్ధం చేసి ప్రభుత్వం ముందుకు ఉంచనున్నట్లు వెల్లడించారు.

కొత్తగూడెం జిల్లాలో ఘనత వహించిన నాయకులు



కార్యక్రమానికి పెద్ద ఎత్తున మున్నూరు కాపు నాయకులు, యువత, మహిళలు హాజరయ్యారు.

ఈ సందర్భంలో పాల్గొన్న ప్రముఖులు:

ఎడవెల్లి కృష్ణ , వనమా రాఘవేంద్రరావు, బీజేపీ నాయకులు రంగా కిరణ్, కాసుల వెంకటేశ్వరరావు, బీమా శ్రీధర్, ముత్యాల హనుమంతరావు, రావి రాంబాబు, వల్లాల ప్రసాద్ – స్టేట్ మాజీ కార్యదర్శి, బాలిశెట్టి సుందరాజ్, ఆర్ జె సి కృష్ణ – మాజీ చైర్మన్, మేకల భిక్షమయ్య, దిండిగాల రాజేందర్ – మాజీ గ్రంథాలయ చైర్మన్

కనకం జనార్దన్, కనిశెట్టి నర్సయ్య – ట్రస్ట్ కార్యదర్శి

పసుపులేటి వీరబాబు – జిల్లా గ్రంథాలయ చైర్మన్

వైస్ ప్రిన్సిపాల్ రెడ్డి రమేష్, భూపతి శ్రీను, యూత్ నాయకులు మాటేటి రవి

కొత్తగూడెం మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు కాసా హనుమంతరావు, కార్యదర్శి గోపాలకృష్ణ, మహాలక్ష్మి సత్యనారాయణలి నిర్వహించారు.

### వనభోజనంలో ఆటపాటల సందడి

సహస్ర సంఖ్యలో హాజరైన మున్నూరు కాపు కుటుంబాలు ఆటపాటలు, స్నేహబంధం, ఆత్మీయ వాతావరణంలో సమారాధనను ఆనందంగా జరుపుకున్నారు.

### ఐక్యతే శక్తి – అభివృద్ధి మార్గం

డాక్టర్ కొండ దేవయ్య పటేల్ చివరిగా అందరికీ పిలుపునిస్తూ.. "మన పిల్లలు, మన భవిష్యత్తు, మన అభివృద్ధి%ొ% ఇవన్నీ మన ఐక్యతలోనే ఉన్నాయి. తెలంగాణలో మున్నూరు కాపుల హక్కులు నిలబెట్టుకోవాలంటే ఒక్క మాట – ఐక్యత!" అని పేర్కొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 11 నవంబరు 2025

# విద్యార్థుల ప్రాణాలతో ఆటలాడుతున్న రేవంత్ ప్రభుత్వం

**జమ్మికుంట ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్‌లో 17 మంది విద్యార్థులకు అస్వస్థత**

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆవేదన**



హుజురాబాద్, నవంబర్ 10 (వాయిస్ టుడే): రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘటనలతో పేద విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా, రేవంత్ ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్రలో ఉంది అని జమ్మికుంట ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్‌లో 17 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుర్ఘటనపై కౌశిక్ రెడ్డి గారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందలాది విద్యార్థులు అస్వస్థతకు గురవగా, కొంతమంది నిరపరాధ చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషాద వాస్తవం. విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్న ముఖ్యమంత్రి “నిమ్మకు నీరు ఎత్తినట్టుగా” వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరిశుభ్రత లేకపోవడం, పర్యవేక్షణ లోపించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. ఇటీవల రాంపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మరువక ముందే మరో విషాదం జరగడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే రేవంత్ రెడ్డి తన వైఫల్యానికి నైతిక బాధ్యత వహించి తక్షణమే గురుకుల పాఠశాలలను అందుకోవాలని అని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రలేచి, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సురక్షిత భోజన వసతి, వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. పేద పిల్లల భవిష్యత్తు అంధకారంలో మునిగిపోకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి లేకపోతే ప్రజల తీర్పు తప్పదని” కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.



# ప్రాణహాని ఉందంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన జూనియర్ కళాశాల లెక్చరర్

**ప్రభుత్వ కళాశాల నందు పనిచేస్తున్న తోటి లెక్చరర్స్ నుండి తనకు రక్షణ కల్పించాలని జమ్మికుంట సిఐ కి ఫిర్యాదు**

జమ్మికుంట నవంబర్ 10,(వాయిస్ టుడే) : జమ్మికుంట పట్టణ పరిధిలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ ఇంటర్ కళాశాల నందు గత 15 సంవత్సరాలుగా లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న జి కవిత గత కొన్ని రోజుల నుండి పి వరుణ్ ఎంపీసీ (ద్వితీయ సంవత్సరం) అను విద్యార్థి తనతో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని,అతనికి కళాశాల నందు విధులు నిర్వహిస్తున్న కొంతమంది లెక్చరర్స్ ,విద్యార్థి సంఘాల నాయకులు వత్తాసు పలుకుతున్నారని కవిత పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు పనిచేస్తున్న కవితతో వరుణ్ కుమార్ అనే విద్యార్థి దురుసుగా ప్రవర్తిస్తున్నాడని, కాలేజీకి రెగ్యులర్గా రావాలి, హాజరు శాతం తక్కువగా ఉన్నది అన్నందుకు తన తండ్రి అయినటువంటి రాజుకి సమాచారం ఇస్తే “మావాడు రాడు అయితే ఏం చేస్తావ్ నీకు చేతనైంది చేసుకో” అని మర్యాద లేకుండా మాట్లాడారని కళాశాలలోని కొంతమంది లెక్చరర్స్ విశ్వనాథ్ రెడ్డి ఫిషరీస్, డి. మహేష్ కెమిస్ట్రీ, పి.సీమ ఫిజిక్స్, సహాయంతో వారి సలహాలు సూచనలతో గత ఐదు రోజుల నుండి విద్యార్థి సంఘాలతో కాలేజీలోకి వచ్చి, ఎలాంటి పర్మిషన్ లేకుండా క్లాస్ రూమ్ లోకి వచ్చి తన మీద దౌర్జన్యం చేస్తున్నారన్నారు, ఇలా ఎందుకు చేస్తున్నారు అని అడిగితే నిన్ను సస్పెండ్ చేయిస్తాం అని నీ అంతు చూస్తాం నిన్ను చంపుతాం అని బెదిరిస్తున్నారన్నారు. నిజాయితీగా నా విధులు నేను నిర్వహిస్తుంటే తోటి లెక్చరర్స్ కూడా తనకు వ్యతిరేకంగ మారి కళాశాలలో చదువుతున్నటువంటి పిల్లలను కూడా తనకు వ్యతిరేకంగా మార్చి కొన్ని సామాజిక మధ్యమాలలో తనకు వ్యతిరేకంగా వార్తలు వచ్చేలా చేశారని, అందుకుగాను జూనియర్ కళాశాల నందు విధులు నిర్వహిస్తున్న కొంతమంది లెక్చరర్స్ విశ్వనాథ్ రెడ్డి, మహేష్ ,సీమ వీరితో తనకు ప్రాణభయం ఉందని కవిత జమ్మికుంట పోలీస్ స్టేషన్ నందు సిఐ రామకృష్ణకు ఫిర్యాదు చేస్తూ తన గోడును వెలగొచ్చుకున్నారు. కావున వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



# బాధిత మహిళకు ఆర్థిక సాయం అందజేసిన సెస్ డైరెక్టర్ కొట్ట పల్లి సుధాకర్

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 10: విద్యుత్ షాక్ తో బోయినపల్లి మండలం జగ్గారావు పల్లి కి కొండవేని రాజవ్వ యొక్క గొర్రె మరనించినందున వారికి సెస్ సంస్థ నుండి సోమవారం ఏడు వేయిల రూపాయల చెక్కును సెస్ కార్యాలయం లో బోయినపల్లి సెస్ డైరెక్టర్ కొట్టే పల్లి సుధాకర్ మరియు బోయినపల్లి ఏఈ గాథ పాక ప్రశాంత్ లు అందించారు.ఈ కార్య క్రమంలో బాగంగా గ్రామ ప్రతినిదులు కొట్టే పల్లి మల్లయ్య, సీతారాం రవి , గ్రామ మాజీ సర్పంచ్ గన్ రెడ్డి శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ సంధి సంపత్ కుమార్ మరియు సెస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నీటిపారుదల శాఖ నిమ్మలంగా ఉండుడే ఆఫీస్‌కి రాకున్నా జీతం పడుడే

**అడిగేవాళ్లు లేరు చర్యలు తీసుకునే వాళ్ళు లేరు ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితి**





హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 11 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ కేంద్రంలోని ఐఒసీ బిల్డింగులో నిర్వహిస్తున్న నీటిపారుదల శాఖ కార్య నిర్వహక ఇంజనీరింగ్ డివిజన్ నెంబర్ 3, నీటిపారుదల శాఖ సర్కిల్ నెంబర్ 1కార్యాలయములో సోమవారం ఉదయం 11గంటల 35 నిముషాలు సమయం గడుస్తున్న గాని ఏ అధికారి గానీ కార్యాలయ సిబ్బంది గానీ ఎవరు కూడా విధులకు హాజరు కాలేదు. ఖాళీ కుర్చీలు మాత్రమే దర్శన మిస్తున్నాయి.ఒక మహిళ అటెండర్ మాత్రమే కార్యాలయంలో హాజరైయినది. అధికారులు సిబ్బంది వస్తున్నారని ఇంకా రాలేదని సమాధానం ఇవ్వడంతో ఈఈ, డీఈ ఏఈ లు మరియు కార్యాలయం సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఎవరూ సిబ్బంది లేకపోవడంతో ప్రజలు తిరిగి వెళ్ళిపోతున్నారు. రెండోశనివారం సెలవు, ఆదివారం సెలవు కావడంతో సోమవారం కూడా సెలవు అనుకున్నారో ఏమో మరి ఎవరు అడిగేది మనల్ని అని అనుకున్నారో కానీ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న నీటి పారుదల శాఖ ఉద్యోగులు ఎవరు కూడా మధ్యాహ్నం వరకు విధులకు హాజరు కాలేదు.రోజు కూడా అడిగే వాళ్ళు లేరనే ధీమాతో నీటిపారుదల శాఖలో సిబ్బంది ఎవరు కూడా విధులకు హాజరుకావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వముచే జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు విధులకు హాజరుకాని సిబ్బందిమరియు అధికారులపై జిల్లా కలెక్టర్, నీటిపారుదల జిల్లా అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# కరీంనగర్ టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన బండి సంజయ్

కరీంనగర్, నవంబర్ 10 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు మొత్తాన్ని కేంద్ర మంత్రి లిబండి సంజయ్ కుమార్‌లి తన వేతనం నుండి 5,45,375 చెల్లించారు. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్‌కు లిబీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిలి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, గుజ్జు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం లి4,847 మంది విద్యార్థులకులి ఈ సహాయం అందుతుందని తెలిపారు. పేద విద్యార్థులు పరీక్ష ఫీజుల కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో బండి సంజయ్ “లిమోదీ గిఫ్ట్‌లి” కార్యక్రమం కింద ఈ నిర్ణయం తీసుకున్నారని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.



# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

**- రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సాయికి సన్మానం**

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

వేములవాడ, నవంబర్ 10 (వాయిస్ టుడే): వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం కుమారుడు వంగపల్లి మనీ సాయి వర్మ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నందుకు సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుడిసె సదానందం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ సాయి వర్మ 2019-2023 సంవత్సరములో సీఎంఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్న సమయంలో స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ తరపున సమాజ సేవ చేసినందుకు తెలంగాణ రాష్ట్రం తరఫున అవార్డు తీసుకోవడం ఆనందనీయమని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**- 1662 రోజులుగా అన్నదాన సేవలు**

**- మై వేములవాడ చారి ట్రబుల్ ట్రస్ట్**



వేములవాడ, నవంబర్ 10 (వాయిస్ టుడే): మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1662 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున దాతలు అందించిన సహకారంతో లక్ష్మీగణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. కుమారుని పుట్టినరోజు గోపన్నగారి స్వప్న శ్రీనివాస్ శర్మ దంపతులు ఈ సందర్భంగా జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని ఒక్క పూటనైనా పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ సగ్గు, రాహుల్ గొండ ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



కరీంనగర్,నవంబర్, 10 (వాయిస్ టుడే):ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), అశ్విని తానాజీ వాకడే(స్థానిక సంస్థలు), డీఆర్ఓ వెంకటేశ్వర్లు,ఆర్డీవోలు మహేశ్వర్,రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.మొత్తం 339 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 68, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# రేణికుంటలో బీజేపీ ఆధ్వర్యంలో సైకిల్‌ల పంపిణి

తిమ్మాపూర్, నవంబర్ 10(వాయిస్ టుడే):మోదీ గిఫ్ట్ పేరిట జాతీయ బీజేపీ నాయకులు,కేంద్ర మంత్రి బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులు, విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్న సైకిల్ లను బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది పంపిణి చేశారు.రవాణా సౌకర్యాలు లేక పాఠశాలకు రానటువంటి విద్యార్థులకు సహాయం చేసే ఉద్దేశ్యం లో భాగంగా బండి సంజయ్ సైకిల్ లను ఉచితంగా ఇస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.సైకిల్ కాకుండా పరీక్ష రుసుం కూడా కేంద్ర మంత్రే చెల్లిస్తున్నాడని తెలిపారు.10 వ తరగతి లో అత్యధిక మార్కులు సంపాదించి కేంద్ర మంత్రికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని సూచించారు.ఉచితంగా సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రికి విద్యార్థులు,తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు తమ్మనివేణి రాజు యాదవ్,జిల్లా ఓబీసీ ఈసి సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి,మండల నాయకులు జంగ సునీల్ రెడ్డి, కాల్వ శ్రీనివాస్,తమ్మనివేణి మహేష్,వర్ణ దేవేందర్ రెడ్డి,మారం శివ, రేగూరి సుగుణాకర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కమిటీ చైర్మన్ గోనెల కవిత,పాఠశాల సిబ్బంది, విధార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా నుంచి టీఆర్పీ పార్టీలో చేరికలు

**రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా ఆధ్వర్యంలో పార్టీ లో చేరిన వివిధ పార్టీల నాయకులు**

**రాజ్యాధికారం సాదించే విధంగా కృషి చేయాలని మల్లన్న సూచన**



కరీంనగర్,నవంబర్ 10(వాయిస్ టుడే):కరీంనగర్ జిల్లా టీఆర్పీ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ టౌన్ ప్రధాన కార్యదర్శి ఎగుర్ల రమేష్ ఆధ్వర్యంలో వివిధ డివిజన్ల నుండి యువత భారీగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరికలు నిర్వహించగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా,జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ నూతన సభ్యులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా హాజరై నూతన సభ్యులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యాధికారం సాదించుకోవడం టీఆర్పీ పార్టీ తోనే సాధ్యమైతుందని తెలిపారు. టీఆర్పీ పార్టీ కరీంనగర్ టౌన్ లో ఉన్న అరవై ఆరు డివిజన్లలో పార్టీ బలపడేటట్టు అందరూ కలిసి కృషి చేయాలని సూచన చేశారు. మనమెంతో మనకంత అనే నినాదంతో ప్రజా క్షేత్రంలోకి వెళ్లి అగ్రవర్ణాల దోపిడీని అరికట్టాలని అందుకు గాను మీరంతా పార్టీ సైనికులై కష్టపడాలని తెలిపారు. పార్టీలో చేరిన నూతన సభ్యులు కొంటు తిరుపతి,తుపాకుల శ్రీకాంత్, చుక్కల సత్యనారాయణ,మారుకొండ సందీప్, పెద్ది శ్రీకాంత్,పెద్ది శ్రీధర్,షేక్ మాజీద్ వీరందరూ పార్టీ బలోపేతానికి ముందు వరుసలో ఉండాలని అఖిల్ పాషా సూచన చేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు జిల్లా కార్యదర్శి చాంద్ పాషా, టౌన్ ప్రెసిడెంట్ ఆర్షత్,జడగల శ్రీనివాస్, మహబూబ్,శ్రీకాంత్ చారి పాల్గొన్నారు.

# “తగ్గేది లేదంటున్న మట్టి మాఫియా”

**అధికారుల కళ్లెదుటే అక్రమ తవ్వకాలు...**

**“అధికారుల మౌనం వెనుక మర్మం ఏంటి...**

**సర్వత్ర చర్చనీయాంశమైన మట్టి మాఫియా ఆగడాలు**





వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 10 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ మరియు మండల ప్రాంతాల్లో మట్టి మాఫియా కు అడ్డు అదుపు లేకుండా పోతుంది. పత్రికల్లో కథనాలు వస్తున్న టీవీ ఛానల్ లో ప్రచారం జరుగుతున్న. అధికారులు వచ్చి ఒకటి రెండు ట్రాక్టర్లు సీజ్ చేసిన.. మళ్లీ మేము తగ్గేది లేదంటూ అక్రమార్కులు యథేచ్ఛగా మట్టి తవ్వకాలను కొనసాగిస్తున్నారు... గత కొన్ని నెలలుగా పట్టపగలే యధావిధిగా జరుగుతున్న ఈ దందాపై అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. కథనం మళ్లీ యధావిధి! కొన్ని రోజుల క్రితం హుస్నాబాద్ చుట్టుపక్కల గ్రామాల్లో జోరుగా సాగుతున్న మట్టి తవ్వకాలపై పత్రికా విలేకరులు కథనాలు ప్రచురించారు. దీనికి స్పందించిన మైనింగ్ అధికారులు రంగంలోకి దిగి ఎక్కడో దొరికినట్టు ఎవరో చెప్పినట్టు రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశారు అంతటితో కథ సుఖాంతం అవుతుందని అందరూ భావించారు కానీ' తదుపరి రోజు నుంచి హుస్నాబాద్ లో మట్టి తవ్వకాలు జోరుగా నిస్సిగ్గుగా కొనసాగుతున్నాయి.

“హైవే ఇష్టారాజ్యంగా మట్టి మాఫియా”...

హైవే రోడ్లపై నిత్యం పదుల సంఖ్యలో వాహనాల తిప్పుతూబీ ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నబీ పట్టుకోవాల్సిన అధికారులే వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి... నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా. జరుగుతున్న ఈ తవ్వకాల వలన ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది అంతేకాకుండా భారీ వాహనాలు రాకపోకల వల్ల రోడ్లు పర్యావరణం దెబ్బతింటున్నాయి.

**“అధికారుల మౌనం వెనుక మర్మమేంటి”..**

పట్టణంలో మండలంలో నిత్యం ఈ అక్రమ తవ్వకాలు జరుగుతున్న పత్రికలలో ప్రచారం అవుతున్నబీ అధికారులకు అనేక ఫిర్యాదులు అందిన ఎటువంటి ఉపయోగం లేకుండా పోతుంది. అసలు అధికారులు ఈ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలకు వచ్చి చూడడం లేదా? లేక మాఫియా సభ్యులు” మా జోలికి రావద్దు” అని అధికారులకు ఏమైనా సంకేతాలు పంపుతున్నారా? మట్టి మాఫియా వెనుక స్థానిక రాజకీయ నాయకుల పలుకుబడి ఉందా? అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తం అవుతున్నాయి... మైనింగ్. రెవెన్యూ. శాఖల అధికారులు మట్టి మాఫియా పట్ల చూసి చూడనట్టు వ్యవహరించడం వెనుక మర్మమేంటి అనేది తెలియాల్సి ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేసి ప్రజాసంపదను పరిరక్షించాలని మండల మరియు పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.



## సిద్దిపేట జిల్లాలో టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన బండి సంజయ్

సైదాపూర్, నవంబర్ 10 (వాయిస్ టుడే): కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట జిల్లాలో 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు రూ. 1,41,025 మొత్తాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన వేతనంలోనుంచి చెల్లించారు. ఈ చెక్కును జిల్లా కలెక్టర్ హైమావతి కి బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి అందజేశారు. జిల్లాలో మొత్తం 1,118 మంది విద్యార్థులకు ఈ సహాయం అందుతుంది. పేద విద్యార్థులు పరీక్ష ఫీజుల కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో “మోదీ గిఫ్ట్” కార్యక్రమం కింద బండి సంజయ్ ఈ నిర్ణయం తీసుకున్నారని బీజేపీ నేతలు తెలిపారు



## జమ్మికుంటలో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థత

జమ్మికుంట, నవంబర్ 10 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించడంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లిఎర్రబెల్లి సంపత్ రావు, మాజీ పట్టణ అధ్యక్షుడు లిలిజీడిమల్లేష్లి సహా బీజేపీ నాయకులు ఆసుపత్రిని సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాసిరకం భోజనం అందించడం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని వారు విమర్శించారు. “కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను గాలికి వదిలేసింది”లి అని ఎర్రబెల్లి సంపత్ రావు తీవ్రంగా వ్యాఖ్యానించారు. మధ్యాహ్న భోజనం వండే వారికి బకాయిలు చెల్లించి, నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.



## ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో పెట్టవద్దు

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజావాణికి 86 దరఖాస్తులు**

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 10: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్ లో పెట్టవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 86 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. రెవెన్యూ కు 30 , డీఆర్డీఓ కు 14 , హౌసింగ్ కు 13, డీపీఓ కు 8 , ఎస్డీసీ, డీఎంహెచ్ఓ, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, సెస్, డీఏఓకు రెండు చొప్పున, డీసీఎస్ఓ, డీఈఓ, ఏడీ సర్వే, ఎక్సైజ్, జిల్లా రిజిస్ట్రార్, డీవీహెచ్ఓ, గిరిజన సంక్షేమ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.

## గుండెపోటుతో ఓ వ్యక్తి మృతి



రామకృష్ణాపూర్ అక్టోబర్ 10 (వాయిస్ టుడే): ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తికి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో వాహనం పైనుంచి కింద పడి మృతి చెందాడు. ఈ సంఘటన క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మార్ గార్డెన్ సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద సోమవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గద్దరాగడి టీచర్స్ కాలనీకి చెందిన ఎ.వేణుగోపాల్ (57) ఎమ్మార్ గార్డెన్ లో ఓ ఫంక్షన్ కు హాజరై తిరిగి సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ కోసం వెళుతున్న క్రమంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కింద పడిపోయాడు వెంటనే 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు




## కామ్మెట మాజీ సర్పంచ్ పట్లోళ్ల హన్మంత్ రెడ్డికి సేవారత్న అవార్డు

చేవెళ్ల... నవంబర్ 10(వాయిస్ టుడే)చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట గ్రామానికి చెందిన పట్లోళ్ల హనుమంత్ రెడ్డి సర్పంచ్ గా అనేక సేవా అభివృద్ధి కార్యక్రమాలు చేసినందుకు అవార్డుకు ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధా క్రిష్ణ తెలిపారు. సోమవారం హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అవార్డు, ఎంపిక పత్రాన్ని అందుకున్నారు. డిసెంబర్ లో తిరుపతిలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 18 వ నేషనల్ కాన్ఫరెన్స్ లో సేవా రత్న జాతీయ అవార్డు అందుకుంటారు. గ్రామ అభివృద్ధికి చేసిన సేవకు ఉత్తమ సర్పంచ్ అవార్డు దక్కింది. ఈ మేరకు నల్లా రాధా కృష్ణ ఎంపిక పత్రాన్ని అందజేశారు. తనకు దక్కిన అవార్డును గ్రామానికి అంకితం చేస్తున్నట్లు అవార్డు గ్రహీత పట్లోళ్ల హన్మంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటయ్య, బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గోనె. కరుణాకర్ రెడ్డి, సురేందర్ గౌడ్, బాలకృష్ణ, ఆంజనేయులు గౌడ్, రాంచెంద్రయ్య, రావులపల్లి వెంకటేష్, సంపత్ కుమార్ బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అవార్డుల కమిటీ సభ్యులు కడమంచి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




## 11వ శతాబ్దపు మరకత శివలింగాన్ని దర్శించుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య

చేవెళ్ల...నవంబర్ 10(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక సోమవారం ఉదయం బ్రహ్మ ముహూర్తమున హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య, స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఆలయ నిర్వాహకులు ఆమెను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్తీక సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యుడు హన్మంతు, అర్చకులు సాయి శివ, ప్రమోద్, వీరేష్ ఉన్నారు.

## మనసున్న మనిషి అందె శ్రీ కి ఘన నివాళి

**బీసీ హక్కుల సాధన సమితి సమావేశం**



రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 10: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల కార్మిక భవనం లో మీసం లక్ష్మణ్ అధ్యక్షతన బీసీ హక్కుల సాధన సమితి సమావేశం జరిగింది. ముందుగా ఈరోజు ఉదయం మరణించిన మనసున్న మహాకవి అందే ఎల్లన్న. అందెశ్రీ గారికి బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ పంతం రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేరుస్తూ బిల్లు ఆమోదించుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ బిసి రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేసే బాధ్యత రాష్ట్ర బిజెపి పార్టీ తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ పంతం రవి అన్నారు అసెంబ్లీలో చేసిన బీసీ చట్టానికి బిజెపి పార్టీ ఎమ్మెల్యేలు కూడా మద్దతు ఇచ్చినందున మోడీ ప్రభుత్వంతో మాట్లాడి ఆ చట్టాన్ని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించడానికి చొరవ చూపి రాష్ట్రంలో బీసీ లా ఎడల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదే క్రమంలో రాబోయే రోజుల్లో దేశంలో జనగణనతో పాటు కుల గణన కూడా చేయాలని సకల రంగాలలో బీసీల వాటా బీసీలకు ఇవ్వడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసే విధంగా బీసీ హక్కుల సాధన సమితి ఉద్యమిస్తుందన్నారు ఏది ఏమైనా బీసీ బిల్లు సాధన కొరకు ముఖ్యమంత్రి ప్రయత్నాన్ని స్వాగతిస్తున్నామని అదే క్రమంలో అన్ని రాజకీయ పార్టీలను బీసీ సంఘాలను కలుపుకొని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అందరినీ ఢిల్లీ తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకు తీసుకువెళ్లాలని స్థానిక సంస్థల ఎన్నికలు విద్యా ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చడం ఒక్కటే మార్గం అని 9వ షెడ్యూల్లో చేర్చకుండా కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలయా పన చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి తగదని ఇలా కాలయాపన చేస్తే ఒకరకంగా రాష్ట్ర బీసీలను మభ్యపెట్టడమే అవుతుందని వారు అన్నారు అసెంబ్లీలో చేసిన చట్టానికి కట్టుబడి బీసీ రిజర్వేషన్లు సాధించని యెడల బీసీల అగ్రహానికి కేంద్రంలో అధికారులు ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారుల కాంగ్రెస్ పార్టీలో బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు.ఇప్పటికైనా రెండు పార్టీలు అవకాశవాద రాజకీయాలు కాకుండా టిఆర్ఎస్ పార్టీ లాగా శిఖండి పాత్ర పోషించకుండా చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి కొనే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సోమ నాగరాజు ముదిరాజు, నేరెళ్ల రాజు గౌడ్, సదానందం మేర, ఉప్పునూటి రాజు, కుమ్మరి గాజుల లింగం పాల్గొన్నారు.

## డీడీఎస్-కేవీకేల ఆధ్వర్యంలో కంది సాగుపై రైతులకు శిక్షణ



వాయిస్ టుడే ఝరాసంగం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లచ్చునాయక్ తండాలో డిడియస్, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కంది సాగు పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు 30 ఎకరాలకు వేప నూనె, లింగాకర్షక బుట్టలు, పంచగవ్యను పంపిణీ చేసారు. పంటల యాజమాన్య శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ 10వేల పిపిఎం వేప నూనె కీటకాల జనన వ్యవస్థపై ప్రభావం చూపించి అవి గుడ్లు పెట్టకుండా చేస్తుందని, వేప నూనె లీటరు నీటికి 2 మీలీ లీటర్ ను కలిపి ఉదయం కానీ సాయంత్రం పిచికారి చేయాలన్నారు. వేప నూనె వాడకం ద్వారా రసం పీల్చే పురుగులను నివారించవచ్చన్నారు. పంచగవ్య వాడకం ద్వారా నేల సారాన్ని పెంచి, పంట శక్తివంతంగా పెరిగి, పూత ఎక్కువగా వచ్చి కాయలు నిండి అధిక దిగుబడి వస్తుందన్నారు. లింగాకర్షక బుట్టలు ఎకరాకు 4 పొలంలో కట్టడం వలన శనగ పచ్చ పురుగు ఉధృతి తెలుసుకోవచ్చని, ఎకరాకు 10 వాడటం వలన మగ రెక్కల పురుగులు బుట్టలో పడి పురుగు మందుల ఖర్చు తగ్గించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ రైతులను పర్యావరణానికి అనుకూలమైన పద్ధతులను అవలంబించేలా ప్రోత్సహించడం ద్వారా మెరుగైన పంట ఉత్పత్తి సాధనానికి, రసాయన ఎరువులు మరియు మందులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందన్నారు. రైతులకు వేప నూనె 30 బాటిల్ 500 మీ. లీ. లింగాకర్షక బుట్టలు 300 మరియు పంచగవ్య 150 లీటర్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కె వి కె పశు వైద్య శాస్త్రవేత్త డాక్టర్ ఎం. కైలాష్, సంఘం సూపర్వైజర్ మంజులమ్మ, రైతులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 11 నవంబరు 2025



# కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 10: సోమవారం జూలూరుపాడు లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి విద్యా స్థాయి, వసతి, భోజనం రోజువారీ జీవన విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించారు. ప్రత్యేకంగా క వంటగదిలో వంట కోసం ఉపయోగించే సామాగ్రిని, వంట పాత్రలను, పదార్థాల నిల్వ పద్ధతులను, ఆహార తయారీ సమయంలో పాటిస్తున్న పరిశుభ్రతా ప్రమాణాలను వివరంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, వారితో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా భాగంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రశాంతమైన, భద్రమైన వాతావరణంలో చదువుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థుల అభ్యాసంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి, వారిని పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని, మౌలిక సదుపాయాల పరంగా ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట బోధన బోధ నేతల సిబ్బంది విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**"స్కాలర్షిప్ ప్రభుత్వం బిక్ష కాదు - విద్యార్థుల హక్కు"**

**పెండింగ్‌లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి**

చేవెళ్ల...నవంబర్ 10(వాయిస్ 3)ఎబివిపి శంకర్ పల్లి శాఖ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎబివిపి (ఎస్ ఎఫ్ ఎస్) విభాగ్ కన్వీనర్ హృషీకేష్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారినా కూడా ప్రజల బ్రతుకులు మారడం లేదని, గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత ధ్వంసం చేస్తుందని . పేద, మధ్య తరగతి విద్యార్థులు తమ భవిష్యత్తుకు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు, రీయింబర్స్ మెంట్ పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా, ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న తీరును ఎబివిపి తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా, పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 8500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వేణు చారి, శ్రీకంఠ గౌడ్, నిఖిల్, ఏబీవీపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి :చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల...నవంబర్ 10(వాయిస్ టుడే) చేవెళ్ల పట్టణంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయ ఆవరణలో తెలంగాణ మార్క్ ఫెడ్ సౌజన్యంతో ,పిఎసి ఎస్ చేవెళ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యుడు కాలే యాదయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం మొక్కజొన్నను మద్దతు ధర రూ.2,400లకు కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రంలోనే విక్రయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తికి ప్రభుత్వం తరుపున చెక్కును అందజేత



చేవెళ్ల... నవంబర్ 10(వాయిస్ టుడే)మీర్జాగూడ గేట్ సమీపంలో బస్సు & టిప్పర్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మహారాష్ట్ర రాష్ట్రం, నాందేడ్ జిల్లా, ఖాదర్ తాలూకా, బెజవాడ గ్రామానికి చెందిన "ఆకాశ్ ధ్యానోభ కంబాలే" టిప్పర్ డ్రైవర్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున 5,లక్షలు ప్రకటించడం జరిగింది. ఈరోజు చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఆకాష్ కుటుంబ సభ్యులకు చేవెళ్ల శాసనసభ్యుడు కాలే యాదయ్య చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ 2 లక్షలు నగదు బదిలీల అమలు చేయాలి

**జి ఎం పి ఎస్. జిల్లాకార్యదర్శి, కాట్రాల తిరుపతిరావు**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 10: సుజాతనగర్ గొర్రెల మేకల పెంపకం దారులు సంఘం మండల మహాసభ సుజాతనగర్ చింతలపూడి సత్యం భవనంలో చేతుల సుందర్ అధ్యక్షతన మహాసభ లో సంఘం జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు మాట్లాడుతూ గొర్రెలు మేకలకు నట్టలమందు మూడు సార్లు పంపిణీచేసి. రెండో విడత గొర్ల గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ అమలు చేసి గొర్రెలు మేకల పెంపకం దారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకుంటే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి లో జరిగిన బిసి డిక్లరేషన్ లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్లు పంపిణీ చేయకుండా డీడీలు కట్టించుకుని గొర్రెలు పంపిణీ చేయకుండా మోసం చేసింది మేము అధికారంలోకి వస్తే గొల్ల కురుమల అందరికీ గొర్ల పంపిణీ అమలు చేస్తామని ప్రకటించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిందని అన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత గొర్ల పంపిణీ కోసం కట్టిన డిడిలను వాపస్ చేసి చేసిందని ఆయన అన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు మల్లెబొయిన లింగయ్య సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బచ్చలికూర శ్రీనివాస్ చేతుల సుందర్ కొంపెల్లి అయిలయ్య ఉడుగుల మల్లయ్య చేతుల పరమయ్య లిక్కి నాగరాజు చిమట సర్వేశ్వరావు కొచ్చర్ల నాగరాజు పరిటాల చిమడయ్య కసనబొయిన ప్రసాద్ వీర్ల వసంత వీర్ల మల్లేష్ జక్కుల పాపారావు ఉగ్గం మూర్తి ఉగ్గం యలమంద పగడాల వెంకటేశ్వర్లు రాజబొయిన లక్ష్మణ్ రాచబంటి చిన్న సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహాకవి అందెశ్రీ మరణానికి బార్ అసోసియేషన్ సంతాపం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 10: మహాకవి అందెశ్రీ మరణం పట్ల కొత్తగూడెం బార్ అసోసియేషన్ సోమవారం మధ్యాహ్నం సంతాపం ప్రకటించి నివాళు లర్పించింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ ం "తన మాటలు, పాటలు, కవితా సంపుటాల ద్వారా తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పి స్వరాష్ట్ర సాధన వైపు నడిపించిన మహానుభావుడు అందెశ్రీ. ఆయన సేవలు, కవిత్వం, తెలంగాణ పట్ల ఉన్న ప్రేమను ఈ సమాజం ఎప్పటికీ మరువదు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జె. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, ఉప్పు వరుణ్, కే. చిన్నకృష్ణ, అడపాల పార్వతి, మాలోత్ ప్రసాద్ పలువురు సీనియర్ సీనియర్ న్యాయవాదులు వారిని కొనియాడారు జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ధూళిపాల శ్రీనివాసరావు నియామకం

హుజూర్ నగర్ నవంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ధూళిపాల శ్రీనివాసరావును నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సోమవారం హైదరాబాదులోని బీసీ భవన్ లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీల 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా బీసీల అంత ఐక్యంగా ఉద్యమించాలని, సూర్యాపేట జిల్లాలో బీసీల ఐక్యత కోసం కృషి చేయాలి అని బీసీల ఉద్యమంలో సూర్యాపేట జిల్లా అగ్ర బాగానే ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో సూర్యపేట జిల్లా అధ్యక్షులు గా నియమించిన ఆర్ కృష్ణయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, సూర్యాపేట జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కమిటీలు ఏర్పాటు చేసి మండల గ్రామస్థాయిలో బీసీల ఐక్యతకు తన శక్తి మేరకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో అన్ని కులాలకు ప్రాధాన్యతనిస్తూ కమిటీ నిర్మాణం చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ర్యాగ అరుణ్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప సాహిత్య వేతనను కోల్పోయాం

వాయిస్ టుడే ఝరాసంగం సంగారెడ్డి జిల్లా నవంబర్ 9: తెలంగాణ రచయిత. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతం రచించాడు. అందెశ్రీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినందుకుగాను 2025 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా రూ.కోటి నగదు పురస్కారాన్ని అందుకున్నాడు. ఆయన మృతి పట్ల ఝరాసంఘం మండలంలోని అక్షర భారతి మాడల్ స్కూల్లో సంతాపం తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్కూల్ ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయులు వెంకట్ అన్నపూర్ణ ముస్కాన్ ధనలక్ష్మి మహాదేవి శోభ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అందే శ్రీ రచించిన పాటలను జ్ఞాపకం చేసుకుంటూ ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేశారు.



# లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ ప్రిన్సిపాల్ ఒగ్గు విజయ కుమారి



హుజూర్ నగర్ నవంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ నియోజకవర్గ%శీ% మఠంపల్లి మండలం త్రివేణి నగర్ లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పాఠశాల మరియు కళాశాలలో పౌరశాస్త్రం ఆంగ్లం సబ్జెక్టులు బోధించుటకు జూనియర్ లెక్చరర్ పోస్టు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపల్ ఒగ్గు విజయ కుమారి సోమవారం విలేకరులకు తెలిపారు అర్హతలు బీఈడీ పూర్తయి ఉండాలి పీజీ మరియు టెట్ క్వాలిఫై ఉండాలి తగిన సర్టిఫికెట్లు ఉన్నటువంటి మహిళా అభ్యర్థుల నుండి ఈ నెల 12 లోపు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు అర్హత గల మహిళా అభ్యర్థులు దరఖాస్తులను కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో సమర్పించవలసిందిగా ప్రిన్సిపాల్ ఒగ్గు విజయ కుమారి తెలిపారు.



# కార్తీక మాసం సోమవారం లింగార్చన

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 10 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో, కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తిపూర్వకంగా పూజలు నిర్వహించారు.ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాన్ని అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించగా, రాత్రి సమయంలో మహాలింగార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంలో 365 జ్యోతులను లింగాకారంలో వెలిగించి స్వామివారికి విశేష పూజలు చేశారు.

# ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 10 : జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గానికి చెందిన పుష్ప అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ , ప్రభుత్వం నుండి 2,75,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.